టాప్ న్యూస్

## ఉప ఎన్నిక వచ్చినా మళ్లీ గెలుస్తా...

- కార్యకర్తల అండ చూసుకునే రాజీనామా
- దానం నాగేందర్



02

## రాబందుల్లా తయారయ్యారు

- నేను ఎవరికీ భయపడను
- మరోసారి అనసూయ ఫైర్
- అనసూయకు పెరుగుతున్న మద్దతు



03

## డ్రగ్స్ విక్రయదారులతో కేసీఆర్ కుటుంబసభ్యులకు సంబంధాలు

- సోమేశ్ కుమార్ ను ఈగల్ టీమ్ విచారించాలి
- కేంద్రమంత్రి బండిసంజయ్ డిమాండ్



03



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## కొత్తరంగులతో తెలుగు రాజకీయ చిత్రపటం

కాలచక్రం తిరుగుతున్న కొద్దీ రాజకీయ రంగం మరింత ఉత్కంఠగా మారుతోంది. అధికార మార్గాల్లో అడుగుల ముద్రలు, ప్రతిపక్షాల వ్యూహాల ప్రతిధ్వనులు, ప్రజల ఆశలూఆకాంక్షల మధ్య తెలుగు రాష్ట్రాల రాజకీయ చిత్రపటం కొత్త రంగులతో మెరుస్తోంది. 2025 సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా కలిసిరాగా, పాలనాపరంగానూ పట్టు చిక్కింది. తెలంగాణ బ్రాండ్ ను పెంచేందుకు పరితపిస్తున్న సీఎం రేవంత్ కు గ్లోబల్ సమ్మిట్, మెస్సీ మ్యాచ్ లతో పాటు పెట్టుబడుల ప్రవాహం వంటివన్నీ కలిసొచ్చాయి. గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం, ప్రపంచ అందాల పోటీలతో పాటు మరెన్నో అద్భుత ఈవెంట్లను తెలంగాణ ప్రభుత్వం సింపుల్ గా నిర్వహించి ప్రశంసలందుకుంది. ఒక వైపు సీఎంగా రేవంత్‌కు రాజకీయంగా కలిసొచ్చిన ఏడాది... జూబ్లీహిల్స్ విజయం ఇచ్చిన తిరుగులేని పునాది... పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ శిబిరంలో వెల్లివిరిసిన ఉత్సాహం. కమల దళపతి నియామకంలో బీజేపీ ప్రదర్శించిన చాణక్య రాజకీయం. గులాబీ పార్టీకి కలిసి రాని కాలం, కవిత తిరుగుబాటుతో అంతపురంలో కలకలం.. వెరసి తెలంగాణ రాజకీయముఖచిత్రం 2025లో సరికొత్త మార్పులకు లోనైంది. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వ్యూహాత్మకంగా గ్రౌండ్‌లో పట్టు పెంచుకోగా కూటమి పాలన స్మూత్ గా సాగుతోంది. గ్రౌండ్ లో వైసీపీ ఇంకా తేరుకోలేదు. అధికారానికి అర్థాలు మారుతున్నాయి, ప్రతిపక్షానికి దిశలు వెతుక్కుంటున్నాయి, ప్రజల తీర్పు మౌనంగా మార్గనిర్దేశం చేస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయాల లోతులు, ఎత్తులు, మలుపులను విశ్లేషించే

**- ఏఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్...**

ఎడిటోరియల్ పేజీ 4లో


Follow: @ANNTELUGU

28-12-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 4 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## డెస్క్ జర్నలిస్టులు ఏం పాపం చేశారు?

**26 వేల కార్డులను 10 వేలకు తగ్గించే కుట్ర**

**ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్**

**హైదరాబాద్, మహా:** అక్రెడిటేషన్ కార్డుల విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ఆందోళనకు దిగారని హరీశ్ రావు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కల్పిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి.. తమ హక్కుల కోసం పోరాడుతున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయించడం దుర్మార్గమని అన్నారు. వెంటనే అందరినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 26 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని, రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ ఇచ్చామని గుర్తు చేశారు. కానీ, నేడు కాంగ్రెస్ సర్కారు వచ్చాక అక్రెడిటేషన్ కార్డులను ఏకంగా 10 వేలకు తగ్గించారని కామెంట్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.252ను వెంటనే సవరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్ ఏ-11



## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**23 మందిపై చిక్కడపల్లి పోలీసుల ఛార్జిషీట్**

**మరోసారి అరెస్ట్ తప్పదా?**

**తొక్కిసలాట ఘటనపై నాడు అసెంబ్లీలో మాట్లాడిన సీఎం**

**హైదరాబాద్ - మహా:**

అల్లుఅర్జున్ ను పుష్ప2 ఇంకా వెంటాడుతోంది. పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏడాది తర్వాత చిక్కడపల్లి పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఇందులో అల్లు అర్జున్ ను ఏ11గా చేర్చారు. అల్లు అర్జున్ తో పాటు మొత్తం 23 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. థియేటర్ యాజమాన్యంతో పాటు, బన్నీ మేనేజర్, వ్యక్తిగత సిబ్బంది, బౌన్సర్లను ఛార్జ్‌షీట్ లో చేర్చారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో మరోసారి అల్లు అర్జున్ అరెస్ట్ జరుగుతుందా అనే ప్రశ్నలు అయ్యాయి. ఛార్జిషీట్ దాఖలుచేసి.. కోర్టుకు సమర్పించారు. దీంతో అభిమానుల్లో మళ్ళీ ఆందోళన మొదలైంది. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తొక్కిసలాట జరిగిందని నిర్ధారించారు.

మిగతా 2లో





### షరతులతో కూడిన బెయిల్

2025 జనవరి 3న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రతి ఆదివారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు రెండు నెలల పాటుగా ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు చిక్కడపల్లి పోలీసుల విచారణకు అల్లు అర్జున్ హాజరుకావాలని కోర్టు అదేశాలు జారీ చేసింది. కోర్టు ముందస్తు అనుమతి లేకుండా అర్జున్ దేశం విడిచి వెళ్లకూడదని న్యాయస్థానం అదేశాలు జారీ చేసింది. ఒక్కొక్కరికి 2 పూచీకత్తులు సమర్పించాలని కోర్టు తెలిపింది. దీంతో పాటు అల్లు అర్జున్ దర్యాప్తు చేస్తున్న పోలీసులను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎటువంటి బెదిరింపులకు పాల్పడవద్దని కోర్టు సూచించింది. ఈకేసు సంబంధించిన సాక్షులను బెదిరించే ప్రయత్నం చేయవద్దని కోర్టు హెచ్చరించింది. అప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్, బెయిల్‌పై విడుదలవడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇదే ఘటనలో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని కూడా పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారంతా బెయిల్‌పై బయటకు వచ్చారు.

# క్లైమాక్స్

## ప్రభాకర్ రావును 12 సార్లు విచారించిన సిట్

**సుప్రీం కోర్టుకు సిట్ విచారణ నివేదిక**

**త్వరలో ముగింపు.. సీపీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, మహా :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ క్లైమాక్స్ కు చేరింది. దర్యాప్తు కోసం నియమించిన కొత్త సిట్‌కు నేతృత్వం వహిస్తున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ దీనిపై అప్ డేట్ ఇచ్చారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక సమావేశంలో దీనిపై స్పందించారు. ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉందని, అందువల్ల దర్యాప్తు అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. కేసులో కీలక నిందితుడైన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించిన నివేదికలు సుప్రీంకోర్టు పరిశీలించి వెల్లడించే నిర్ణయాలపై తదుపరి చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. నూతన సిట్ బృందం కీలక ఆధారాలు, బాధితుల స్టేట్మెంట్‌లు రికార్డ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు దర్యాప్తు త్వరలో ముగింపు దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు సుమారు 12 సార్లు విచారించారు. ఆయనతో పాటు గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్ వంటి వారి స్టేట్‌మెంట్లను కూడా సిట్ రికార్డ్ చేసింది. త్వరలోనే అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశాలు కనబడుతున్నాయి.



**పేదరికాన్ని జయించాలంటే**

## చదువే ఆయుధం

- దేశంలో విపత్తులు వచ్చినప్పుడల్లా ఎన్టీఆర్ ట్రస్ట్ బాసట
- ఎన్టీఆర్ ట్రస్ట్ లో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో స్థిరపడ్డారు
- ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు
- గండిపేట కుటీరంలోని ఎన్టీఆర్ విద్యాసంస్థలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

వివరాలు 6లో

**మహాత్ముని పథకాన్ని కాపాడుకునేందుకు**

## దేశవ్యాప్తంగా ఆందోళనలు

**సీడబ్ల్యూసీ తీర్మానం వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి**



**ఢిల్లీ, మహా:** ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ సహా అనేకమంది నేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వివరాలు వెల్లడించారు. జనవరి 5 నుండి దేశవ్యాప్తంగా 'మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం' బచావో ఉద్యమం ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో జరిగిన పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి సమావేశం ఈ మేరకు తీర్మానించిందని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చి, ప్రతి పౌరుడి ఉపాధికి హామీ ఇచ్చి, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన చేకూర్చే బహుళ ప్రయోజనాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. మహాత్ముడి పేరుతో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని సీడబ్ల్యూసీ తీర్మానించిందని వెల్లడించారు. దీని కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించిందని వివరించారు. సమావేశం ఫోటోలు ట్విట్టర్ ద్వారా షేర్ చేశారు. కాగా సమావేశం సందర్భంగా సోనియా, రాహుల్‌తో సీఎం సరదా సంభాషణ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.



## నితిన్ నబిన్‌కే బీజేపీ పగ్గాలు

**జనవరి 20న అధికారిక ప్రకటన**

**ముహూర్తం ఖరారు**

**ఢిల్లీ, మహా:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముహూర్తం ఖరారైంది. పార్టీ నూతన సారథిగా నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టడం ఖాయమైంది. జనవరి 20వ తేదీ నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, అధికారిక ప్రకటన వెలువరించడానికి అధిష్ఠానం సిద్ధమైంతి. పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువతరానికి పెద్దపీట వేయాలన్న వ్యూహంలో భాగంగా 45 ఏళ్ల నితిన్ నబిన్‌ను జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. 'బీజేపీ జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ జనవరి 15 తర్వాత వేగం పుంజుకోనుంది.

మిగతా 2లో

## మన రాష్ట్రంలోని జర్నలిస్టులకే అత్యధిక అక్రిడిటేషన్ కార్డులు అందిస్తున్నాం

**కొత్త జీఓలో ఏమైనా మార్పులు అవసరమైతే సరిచేస్తాం**

**ఫీల్డ్, డెస్క్ మీడియాలకు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష ఉండదు**

**అందరికీ సమాన సౌకర్యాలు కల్పిస్తాం..**

**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతికి మంత్రి పొంగులేటి హామీ**



**ఖమ్మం ప్రతినిధి, మహా:**

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అత్మధిక అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులకు అందిస్తున్నామని, ఇది తమ ప్రభుత్వ బాధ్యత అని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రభుత్వం జారీ

మిగతా 2లో



## మహిళా కమిషన్ విచారణకు హాజరైన శివాజీ

**తప్పు అంగీకరించిన నటుడు**

వివరాలు 2లో



## ఉక్రెయిన్‌పై భారీ క్షిపణిదాడి

**రష్యా దాడులతో దద్దరిల్లిన రాజధాని**

వివరాలు 2లో

# నితిన్ నబిన్‌కే బీజేపీ పగ్గాలు

(మొదటిపేజీ తరువాయి)

జనవరి 15 తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు ఢిల్లీ రావాలని పిలుపు వెళ్లనుంది. జనవరి 18 నుంచి 20 మధ్య మూడు రోజుల పాటు ఎన్నికల తంతు జరగనుంది. జనవరి 20వ తేదీన కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబిన్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

**మోదీ, షా ఎంపిక**

నితిన్ నబిన్ అభ్యర్థిత్వానికి పార్టీ అగ్రనేతల పూర్తి మద్దతు లభించింది. ఆయన నామినేషన్ పత్రాలపై స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతకం చేయనున్నారని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రతిపాదకుడిగా సంతకం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ ముఖ్య నేతలు ఆయనకు మద్దతు తెలపనున్నారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అధ్యక్షులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసి నితిన్ నబిన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారు. మరో సెట్ నామినేషన్ పత్రాలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాఖలు చేస్తారని స్పష్టం చేశాయి.

**సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి**

జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముందు జరగాల్సిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నిబంధనల ప్రకారం సగానికి పైగా రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావాలి. దేశవ్యాప్తంగా ఉన్న 37 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు గాను, ఇప్పటికే 29 చోట్ల అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. మెజారిటీ రాష్ట్రాల్లో ప్రక్రియ ముగియడంతో జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమమైంది. మిగిలిన రాష్ట్రాల్లోనూ ప్రక్రియ వేగంగా సాగుతోంది.

# అల్లు అర్జున్ ఏ-11

(మొదటిపేజీ తరువాయి)

సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా, హీరో అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చారు.

**అలా జరిగింది**

2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల టైంలో పుష్ప2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. దీంతో రేవతి (35) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ (9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. వీరిద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. తక్షణమే స్పందిచిన పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌పై కూడా కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మరుసటి రోజు ఉదయం జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా, డిసెంబర్ 27న రిమాండ్ ముగిసింది. అదే రోజు ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అప్పుడే ఆయన తరపు లాయర్లు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అల్లు అర్జున్‌కు నాంపల్లి న్యాయస్థానం రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్‌పై నాంపల్లి కోర్టులో వాదనలు ముగియగా న్యాయస్థానం తీర్పును వెలువరించింది.

**ఆ రోజుల్లో సంచలనం**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఇంటికి వెళ్లి మరీ అరెస్ట్ చేశారు. ఒక రోజు రాత్రి జైలు జీవితం గడిపిన తర్వాత, మరునాడు ఉదయం బెయిల్ పై బయటకు వచ్చారు. కొన్ని నెలల పాటు ఈ వివాదం హాట్ టాపిక్‌గా నడిచింది. జాతీయ మీడియాలో అనేక వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. తొక్కిసలాట ఘటనపై సీఎం రేవంత్ ఏకంగా అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఆ సమయంలో బన్నీ ఇంటిపై కొందరు దాడులు కూడా చేశారు. అయితే తొక్కిసలాట జరిగిన ఏడాది తర్వాత ఇప్పుడు ఈ కేసులో పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**చికిత్స పొందుతున్న శ్రీతేజ్**

మరోవైపు ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన శ్రీతేజ్ ఇప్పటికీ చికిత్స పొందుతూనే ఉన్నారు. ఈ ఘటన జరిగి సంవత్సరం అయిన సందర్భంగా ఈ నెల 4న భాస్కర్ కుటుంబానికి అందుతున్న సహాయం, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు వివరించారు. భాస్కర్, ఆయన సోదరుడితో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అల్లు అర్జున్ ముందుకు వచ్చి రూ.2 కోట్లు డిపాజిట్ చేశారని తెలిపారు.

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు: మంత్రి పొంగులేటి

## డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.... మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన



**నేలకొండపల్లి, మహా :** గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

**విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

**ఏప్రిల్ లో రెండో విడత**

సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

**నిరంతరాయంగా సంక్షేమ పథకాలు**

మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ డ్రగ్స్ కలకలం

- రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడి కోసం గాలింపు
- మాసబ్‌ట్యాంక్ పరిధిలో డ్రగ్స్ దందా



**హైదరాబాద్, మహా:** డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, విదేశీ డ్రగ్స్ నెట్‌వర్క్ మాత్రం కొత్త కొత్త మార్గాల్లో బయటపడుతూనే ఉంది. తాజాగా మాసబ్‌ట్యాంక్ పరిధిలో బయటపడిన డ్రగ్స్ కేసు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. ఈ కేసులో ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పేరు బయటకు రావడం కలకలం రేపుతోంది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఈ కేసుల్లో చిక్కుకోవడం ఆందోళనకు కారణమవుతోంది. మాసబ్‌ట్యాంక్ పోలీసులు, తెలంగాణ 'ఈగల్ టీం' సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక దాడుల్లో భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ట్రూప్ బజార్ ప్రాంతానికి చెందిన వ్యాపారవేత్తలు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీ అనే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 43 గ్రాముల కొకైన్‌తో పాటు ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ ఇద్దరు వ్యాపారులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనే విషయంతో పాటు, వారికి నలుగురు రెగ్యులర్ కస్టమర్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ జాబితాలో టాలీవుడ్, బాలీవుడ్‌లో గుర్తింపు ఉన్న స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ ఉన్నట్లు తేలింది. అతను తరచూ వీరి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో స్పష్టమైంది. ఈ క్రమంలో, అమన్ ప్రీత్ సింగ్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈగల్ టీం, మాసబ్‌ట్యాంక్ పోలీసులు కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే గత ఏడాది కూడా సైబరాబాద్ పోలీసులకు డ్రగ్స్ కేసులో అమన్ ప్రీత్ పట్టుబడి, బెయిల్‌పై బయటకు వచ్చినట్లు సమాచారం. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పష్టం చేసిన నేపథ్యంలో, ఈ కేసులో త్వరలో కీలక అరెస్టులు జరిగే అవకాశముందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.




# కొత్త జీవోపై జర్నలిస్టుల నిరసన గళం

## రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలు

**హైదరాబాద్, మహా:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు కొత్త జీవోకు వ్యతిరేకంగా నిరసన గళం వినిపించారు. రెండు కార్డుల సిద్ధాంతం, డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ టీవీ రిపోర్టర్లు, చిన్నపత్రికలతో పాటు పెద్ద పత్రికలకు కూడా అన్యాయం చేసేలా విడుదల చేసిన కొత్త జీవోను రద్దుచేయాలని, 26వేల కార్డులకు తగ్గకుండా జర్నలిస్టుల హక్కులు పరిరక్షించాలని జిల్లా కలెక్టరేట్ల ముందు ఆందోళనలకు పిలుపునివ్వగా, అనేక సంఘాలు ఆందోళనల్లో పాల్గొన్నాయి. కొత్త జీవో పేరుతో జర్నలిస్టుల అక్రిడేషన్ లను కోత పెట్టడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత పద్ధతిలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన టియుడబ్ల్యు, టిజెఎఫ్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. టియుడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేశ్ హజారి, కోశాధికారి యోగానంద్, టెంజు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, ,ఐజెయు కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి నవీన్ కుమార్, నేతలు బాపురావు, భాస్కర్, ప్రెస్ క్లబ్ ఈసి మెంబర్ అశోక్ దయ్యాల, కడకంచి వెంకట్, సువర్ణ, రామకృష్ణా రెడ్డి, దేవేందర్, సంతోష్, తదిరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు. అరెస్ట్ లను మాజీమంత్రి హరీష్ రావు ఖండించారు.

# జర్నలిస్టుల మధ్య విభజన సరికాదు

## స్పెషల్ కమిషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టుల మధ్య విభజన సరికాదని అభిప్రాయపడింది. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు అనే వివక్ష చూపొద్దని సూచించింది. ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ కార్డులను తగ్గించకుండా యధావిధిగా కొనసాగించాలని కోరింది, శనివారం హైదరాబాద్లోని సమాచార భవన్లో స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, సచివాలయంలో ముఖ్యమంత్రి సీపీఆర్వో డాక్టర్ గుర్రం మల్సూర్ను వేర్వేరుగా ఫెడరేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీవో 252, తాజా పరిణామాలు, పరిష్కారాలపై చర్చించారు. పాత, కొత్త జీవోలకు సంబంధించి విషయాలను సుదీర్ఘంగా మాట్లాడారు.

# మన రాష్ట్రంలోని జర్నలిస్టులకే అత్యధిక అక్రిడిటేషన్ కార్డులు అందిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

చేసిన 252 జీఓను సవరించాలని కోరుతూ ఖమ్మంరూరల్ మండలం తరుణిహాట్‌లో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జర్నలిస్ట్ సంఘం నేతలతో మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓలో ఎక్కడైనా పొరపాట్లు ఉన్నా, మార్పులు అవసరమనిపించినా వెనుకడుగు వేయకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఫీల్డ్ మీడియా వారికి, డెస్క్‌కు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష, తేడా ఉండదని స్పష్టం చేశారు. డెస్క్ కార్డులున్న వారికి కూడా మీడియా కార్డులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయంలో జర్నలిస్టుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికలకు అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపు తగ్గిందని చెబుతున్నారని, దీనిని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్,మందటి వెంకటరమణ, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పాలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నంద్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు, కోశాధికారి గురుమూర్తి, , జర్నలిస్టు నేతలు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, పానకాల రావు, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, , జై తెలంగాణ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, కూరపాటి నరేష్ ,నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, ఉపేందర్, వి5యాదగిరి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏడాది కాలంలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

- **సుమారుగా 30 కోట్ల రూపాయల గంజాయి స్వాధీనం**
- **సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు**
- **మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు వార్షిక నివేదిక2025 సమావేశాన్ని ఏర్పాటు అనంతరం మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని తెలిపారు. హత్యలు 23, మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా గత సంవత్సరం ఎస్సీ ఎస్టీ కేసులు 102 నమోదు కాగా ఈ ఏడాది 122 నమోదయ్యాయని వివరించారు. పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.

**మహిళలపై నేరాలు తగ్గు ముఖం**

మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

**సుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేత**

జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఎస్పీ తెలిపారు. సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. చోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691 రూపాయల సొత్తును కోల్పోగా, 141 కేసులలోని 1,21,99,297 రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు. లోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిధ రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు కాగా సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు, ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 5 గురికి 10 సంవత్సరాలు, ముగ్గురికి 7 సంవత్సరాల శిక్షలు ఖరారు కాపాడాయని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారించడం స్థానికంగా గంజాయి సరఫరా అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పి సతీష్‌కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళాకమిషన్ విచారణకు హాజరైన శివాజీ

## తప్పు అంగీకరించిన నటుడు

**హైదరాబాద్, మహా:** నటుడు శివాజీ ఉదంతం మలుపులు తిరుగుతోంది. తాను నటించిన దండోరా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ మహిళల వస్త్రధారణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారి తీవ్ర దుమారం రేపడం తెలిసిందే. శివాజీ చేసిన వ్యాఖ్యలపై అనసూయ, సింగర్ చిన్మయి, రామ్ గోపాల్ వర్మ ఫైర్ అవ్వడంతో ఈ వివాదం కాస్తా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. దీన్ని సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమీషన్ శివాజీకి నోటీసులు జారీ చేసింది. శనివారం శివాజీ హైదరాబాద్ బుద్ధభవన్‌లోని తెలంగాణ మహిళా కమీషన్ ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ శారద అడిగిన ప్రశ్నలకు శివాజీ సమాధానాలు ఇవ్వలేకపోయారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే శివాజీ తన తప్పు ఒప్పుకున్నారని తెలంగాణ మహిళా కమీషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం మహిళా కమీషన్ ముందు హాజరైన శివాజీ తన తప్పు ఒప్పుకున్నారట. విచారణలో నటుడు శివాజీ తన తప్పు అంగీకరించారని, కమీషన్ ఛైర్‌పర్సన్ శారద అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకపోయారని పేర్కొంది. ఇక మీదట మహిళల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తానని స్పష్టం చేసినట్లు వెల్లడించింది. మహిళలను సమదృష్టితో చూడాలని, ఇతరుల విషయంలో అనుచయిత వ్యాఖ్యలు చేయరాదని శివాజీకి సూచించినట్లు కమీషన్ తెలిపింది.

# ఉప ఎన్నిక వచ్చినా మళ్లీ గెలుస్తా...

## కార్యకర్తల అండ చూసుకునే రాజీనామా: దానం నాగేందర్




**హైదరాబాద్, మహా:** పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై వేటు పడనుందనే ప్రచారం నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం హిమాయత్ నగర్ డివిజన్ కార్యకర్తలతో ఎమ్మెల్యే దానం నాగేందర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలే తన బలమని చెప్పారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే దానికి కారణం తన కార్యకర్తలేనని, వారి అండతోనే తాను ధైర్యంగా ముందుకు వెళుతున్నానని చెప్పారు. కార్యకర్తల కోసమే అవసరమైతే రాజీనామా చేస్తానని, వాళ్ళే గెలిపిస్తారన్నారు. ఖైరతాబాద్ లో ఉప ఎన్నిక వస్తే తాను మరోసారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తాను ఆరుసార్లు గెలుస్తానన్నారు. ముఖ్యమంత్రి స్థానానికి గౌరవం ఇవ్వకుండా రేవంత్ రెడ్డిని ఏకవచనంతో సంబోధిస్తూ బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేశారని దానం గుర్తుచేశారు. స్థాయిని మరిచి పరుష పదాలతో విమర్శలు చేసినపుడు అదేస్థాయిలో ప్రతివిమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఇద్దరు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ చేసిన ఆరోపణలపైనా దానం నాగేందర్ స్పందించారు. అవినీతికి పాల్పడుతున్నది కేంద్ర మంత్రులా? లేక రాష్ట్ర మంత్రులా? అన్నది చెప్పాలన్నారు. ఆరోపణలు చేయడం మాని హోంశాఖ సహాయ మంత్రిగా సదరు మంత్రులపై విచారణ జరిపించాలని బండి సంజయ్ ను ఆయన డిమాండ్ చేశారు.

# ఉక్రెయిన్‌పై భారీ క్షిపణిదాడి

## రష్యా దాడులతో దద్దరిల్లిన రాజధాని

**మహా :** ఉక్రెయిన్ రాజధాని కీవ్ పై మరోసారి రష్యా దాడులతో విరుచుకుపడింది. స్థానిక కాలమానం ప్రకారం డిసెంబర్ 27వ తేదీన అర్ధరాత్రి సమయంలో కీవ్‌తో పాటు పరిసర ప్రాంతాలపై భారీ స్థాయిలో క్షిపణులు, డ్రోన్లతో దాడి జరిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ భేటీకి కేవలం ఒకరోజు ముందే ఈ దాడి జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కీవ్ ఇండిపెండెంట్ కథనం ప్రకారం, రష్యా ఈ దాడుల్లో అత్యాధునిక ఆయుధాలను వినియోగించింది. కీవ్‌పై కింజాల్ హైపర్సోనిక్ క్షిపణులు, ఇస్కాండర్ బాలిస్టిక్ మిసైల్లు, కాలిబర్ క్రూయిజ్ మిసైల్లు ప్రయోగించింది. అదే సమయంలో అనేక డ్రోన్లను కూడా గగనతలంలోకి పంపింది. నగరమంతా పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. కీవ్ పరిసర ప్రాంతమైన కీవ్ ఒబ్లాస్ట్‌లో కూడా పేలుళ్లు చోటుచేసుకున్నాయి. రాజధానికి ఈశాన్యంగా 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రోవరీ పట్టణంలో దాడుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ ప్రాంతంతో పాటు సమీప గ్రామాల్లో కూడా చీకట్లు అలుముకున్నాయి. ఈ దాడిని ధ్రువీకరించిన కీవ్ మేయర్ విటాలి క్లిచ్కో, టెలిగ్రామ్‌లో స్పందించారు. "రాజధానిలో పేలుళ్లు జరుగుతున్నాయి. గగనతల రక్షణ దళాలు పనిచేస్తున్నాయి. ప్రజలందరూ షెల్టర్లలో ఉండాలి" అంటూ ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు.

**ట్రంప్ తో చర్చల వేళ ఉద్రిక్తత**

ఉక్రెయిన్ వైమానిక దళం వరుస హెచ్చరికలు జారీ చేసింది. కీవ్ నగరంపై నేరుగా డ్రోన్లు సంచరిస్తున్నాయని, అలాగే వెలికా డైమెర్కా, పెరేయస్లావ్ ప్రాంతాల సమీపంలో డ్రోన్ల కదలికలు ఉన్నాయని తెలిపింది. చెర్నిహివ్ ప్రాంతం నుంచి కూడా డ్రోన్లు కీవ్ వైపు వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. "కీవ్ ప్రజలారా తక్షణమే ఆశ్రయ కేంద్రాల్లోకి వెళ్లండి. నగరంపై డ్రోన్ దాడి కొనసాగుతోంది" అని వైమానిక దళం హెచ్చరించింది. ఈ దాడి నేపథ్యంలో ఉక్రెయిన్‌లో భద్రతా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇదంతా జరుగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఫ్లోరిడాలో ఆదివారం జరగనున్న ఈ సమావేశం శాంతి చర్చలకు కీలకమవుతుందని ఉక్రెయిన్ భావిస్తోంది.

## నేడు వలిగొండకు మంత్రి కోమటిరెడ్డి

### వలిగొండ నుండి కాటేపల్లి వరకు రోడ్డు ప్రారంభం

### ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, మహా:** వలిగొండ మండల కేంద్రం నుండి కాటేపల్లి వరకు 49.5 కోట్ల వ్యాయామంతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డును నేడు ఉదయం 10:30 గంటలకు మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం రోడ్డును ప్రారంభోత్సవం చేస్తున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం నూతనగా గెలిచిన సర్పంచ్ మరియు ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం కలదు అని తెలిపారు

# ఏపీకే ఫైల్స్ అత్యంత ప్రమాదం

### మొబైల్స్ కు వచ్చే ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయొద్దు.. సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహా

**సూర్యాపేట జిల్లా మహా:** మొబైల్ ఫోన్ లకు వాట్సప్ గ్రూపుల ద్వారా, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఏపీకే ఫైల్స్ సందేశం పంపించి వాటిని అనుసరించేలా చేసి మొబైల్స్ హ్యాక్ చేసి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తారు సైబర్ మోసగాళ్లు,ఏపీకె ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల ఎత్తుగడ మాత్రమే, ఏపీకే ఫైల్స్ అత్యంత ప్రమాదకరం వీటిని అనుసరిస్తూ మొబైల్ యాప్ లు డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చేస్తే సైబర్ మోసగాళ్ళు మొబైల్ డాటా దొంగిలించి హ్యాక్ చేసి ఆర్థిక నష్టం కలిగిస్తారని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు మొబైల్స్ కు సందేశం రూపంలో వచ్చే ఏపీకె ఫైల్స్ ను ఎవ్వరు డౌన్ లోడ్ చేయవద్దని ఈ సందర్భంగా కోరారు. ఆర్టిఏ చలాన్, టిఎస్ పోలీస్ చలాన్ ప్రభుత్వ పథకాలు అంటూ వాట్సప్ గ్రూపుల ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసి వాటిని మొబైల్ ఫోన్స్ లో డౌన్లోడ్



చేసుకునేలా ప్రేరేపిస్తారు, ఏపీకే ఫైల్స్ ను మొబైల్ లో డౌన్లోడ్ చేస్తే మొబైల్ పూర్తిగా సైబర్ మోసగాళ్ల ఆధీనంలోకి వెళ్తుంది వారు మీ మొబైల్ ను వినియోగించి మీ బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును దొంగలిస్తారు, ఇలాంటి ఏపీకే ఫైల్స్ ను ఎవరు నమ్మవద్దని సూచించారు. ఈ ఏపీకే ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల సృష్టి అని తెలిపారు. వీటిని డౌన్లోడ్ చేసి అనుసరిస్తే ఫోన్ హ్యాక్ అయినట్లే. ఇటీవల సైబర్ మోసగాళ్లు కొత్త పన్నాగంతో ముందుకు వస్తున్నారు. పోలీస్ చాలన్,ఆర్టిఏ చాలన్, ప్రభుత్వ పథకాలు పేరుతో నకిలీ ఏపీకే ఫైల్ లింకులు పంపుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లింక్‌ను ఓపెన్ చేస్తే వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ వివరాలు ఫోన్ డేటా దొంగిలించే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి లింకులు క్లిక్ చేయకూడదు. అధికారిక సమాచారం కోసం మాత్రమే ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక యాప్‌లు ఉపయోగించాలి. అనుమానాస్పద లింకులు, సందేశాలు అందిన వెంటనే వాటిని పోలీస్ శాఖకు తెలియజేయాలను ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "సైబర్ మోసగాళ్ల పన్నాగాలకు లోనుకాకండి. మీ భద్రత కోసం అప్రమత్తంగా ఉండండి అంటూ ఎస్ పి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా;** హనుమకొండ బాలసముద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ.84,09,744 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు, నేడు అర్హులైన ప్రతి పేద



కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. పేదలు, మహిళలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డివిజన్ పరిదిలో భద్రత ఏర్పాట్లు

### సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్

**సూర్యాపేట మహా** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని శనివారం సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ ప్రజలను కోరారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూర్యాపేట డివిజన్ పరిదిలో భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి వేడుకలు,నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, వేడుకలు జరుపుకునే వారు కుటుంభం తో కలిసి ఇంట్లోనే ఉత్సవాలు జరుపుకోవడం మంచిది. ప్రమాదకరంగా ఉత్సవాలు



జరుపుకోవద్దు. రహదారులపై కేక్ కటింగ్ లాంటివి చేయవద్దు అన్నారు, పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు, మద్యం మత్తులో వాహనాలు తోలవొద్దు అని కోరారు. టపాసులు, డీజే లు నిషేధం ఉన్నది, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్ లు ఇవ్వవద్దు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారుల కు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని డిఎస్పీ ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేశారు

# రాబందుల్లా తయారయ్యారు

- నేను ఎవరికీ భయపడను
- మరోసారి అనసూయ ఫైర్
- అనసూయకు పెరుగుతున్న మద్దతు

**మహా:** సామాన్లు అంటూ మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసిన శివాజీపై అనసూయ సీరియస్ అయ్యేసరికి చాలామంది.. ఆమె కుటుంబంపై మాటల దాడికి దిగారు. దీంతో మరోసారి అనసూయ సోషల్ మీడియా వేదికగా ఫైర్ అయ్యింది. 'కొంతమంది రాబందుల్లాంటి వ్యక్తులు, బాధ్యతారహిత మీడియా సంస్థలు.. స్మార్ట్ ఫోన్‌లు, మైకులు పట్టుకుని తిరిగే సామాజిక అక్షరాస్యత లేని వారు నా మాటలను వక్రీకరిస్తున్నారు. ప్రజలను రెచ్చగొట్టడం, సాధారణ పురుషులుమహిళలను తప్పుదోవ పట్టించడం కోసమే ఇలాంటి మోసపూరిత కథనాలు సృష్టిస్తున్నారు. నన్ను మాత్రమే కాకుండా, ఈ సంభాషణతో ఏమాత్రం సంబంధం లేని నా భర్తను మరియు నా పిల్లలను కూడా అవమానించడానికి ఒక విషపూరిత కథనాన్ని సృష్టించారు. నేను దుస్తులు ధరించే విధానం ఆధారంగా మాత్రమే, నా వ్యక్తిత్వాన్ని, నా నైతికతను



జడ్జ్ చేయడం కరెక్ట్ కాదు. ఇది ఎందుకు చేస్తున్నారో నాకు పూర్తిగా తెలుసు.. ఇలా చేసి మహిళలపై తమకు కంట్రోల్ తెచ్చుకోవాలని చూస్తున్నారు. నేను ఎవరికి భయపడను' అంటూ చెప్పుకొచ్చింది. కాగా అనసూయకు మద్దతు పెరుగుతోంది. నాగబాబు, ప్రకాష్‌రాజ్ సహా అనేకమంది అనసూయకు మద్దతు పలికారు. శివాజీ వ్యాఖ్యలను ఖండించారు.

## డ్రగ్స్ విక్రయదారులతో కేసీఆర్ కుటుంబసభ్యులకు సంబంధాలు

- **సోమేశ్ కుమార్ ను ఈగల్ టీమ్ విచారించాలి**
- **కేంద్రమంత్రి బండిసంజయ్ డిమాండ్**

**హైదరాబాద్, మహా :** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్రమంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ ఆకున్ సబర్వాల్‌ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్య



తల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్‌మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు

## క్రిస్మస్ పండుగ రోజే భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాల రాస్తున్న మతోన్మాదులు

**సూర్యాపేట జిల్లా మహా :** సూర్యాపేట పట్టణ కేంద్రం నందు నల్లాల బావి సెంటర్ ఏపూర్ బస్టాండ్ వద్ద శనివారం సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు 1)సమానత్వపు హక్కు 2)స్వాతంత్రపు హక్కు 3)మతస్వాతంత్రపు హక్కు లను కాల రాస్తున్న మతోన్మాదులు మత స్వాతంత్ర్యపు హక్కు భారతదేశంలోని ప్రతి పౌరుడికి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించడానికి,ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి ఉన్న స్వేచ్ఛ ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 2528 ద్వారా లభించే ప్రాథమిక హక్కు, దీనిలో మత స్వేచ్ఛ, మత సంస్థల నిర్వహణ, మతపరమైన పన్నులు, విద్యా సంస్థలలో మత బోధనపై పరిమితులు ఉంటాయి, అయితే ఇది ప్రజా శాంతి, ఆరోగ్యం, నైతికత వంటి అంశాలకు లోబడి ఉంటుంది. ఆర్టికల్ 25 (Artical) ప్రతి వ్యక్తికి తమ మనస్సాక్షికి అనుగుణంగా ఏదైనా మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది, అయితే ఇది ప్రజా క్రమం,నైతికత, ఆరోగ్యం,మరియు రాజ్యాంగంలోని ఇతర నిబంధనలకు లోబడి ఉంటుంది.ఆర్టికల్ 26 మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛను మత సమూహాలకు ఇస్తుంది, అంటే తమ మత సంస్థలను స్థాపించుకోవడం,నిర్వహించుకోవడం, మరియు ఆస్తులను కలిగి ఉండటం వంటివి ఆర్టికల్ 27 ఏ మత ప్రచారానికి కూడా పన్నులు విధించకూడదని నిర్దేశిస్తుంది అంటే, ప్రభుత్వం ఏ ఒక్క మతాన్ని ప్రోత్సహించడానికి పన్నులు వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిధులతో నడిచే విద్యా సంస్థల్లో మత బోధనను నిషేధిస్తుంది, మరియు ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో మత ప్రార్థనలలో పాల్గొనమని ఎవరినీ బలవంతం చేయకూడదని పేర్కొంటుందనీ భారతదేశాన్ని లౌకిక



రాజ్యంగా నిలబెట్టడం ఈ హక్కుల ముఖ్య ఉద్దేశ్యం,అన్ని మతాలను సమానంగా గౌరవించడం దీని లక్ష్యం మని ఇది వ్యక్తిగత స్వేచ్ఛను, మతపరమైన వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుందనీ, పౌరులందరూ భయం లేకుండా తమ విశ్వాసాలను పాటించడానికి వీలు కల్పిస్తుందనీ రాజ్యాంగంను తుంగలో తొక్కి గత 10 సంవత్సరాలుగా క్రైస్తవుల పై ప్రతిరోజు ఇలాగే ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయనీ.మరి వీటిని మీడియా గానీ రాజకీయ నాయకులు గానీ సమాజ సేవకులు గానీ ఎవరూ ఖండించడం లేదని,ఈదేశంలో యువత పెరిగిపోతున్నరు ఉద్యోగలు లేవు,మతం పేరుతో ఇలా దారిమళ్లించారు, క్రిష్టియన్ శాంతిమార్గంలోఉంటారనీ, మతం పేరుతో ఒక పార్టీ కొన్ని సంస్థలను దేశం మీద వదిలేసింది ఒకరు దోచుకుంటు న్నారు ఇంకొకరు మతం పేరుతో గొడవలు చేస్తున్నారు నార్త్ ఇండియాలో మహిళలపై,చర్చ్ లపై,పలు చోట్ల ఎక్కువ దాడులు పట్టించుకోని ప్రభుత్వలు సోద్యం చూస్తూ మాట్లాడని అన్నీ పార్టీలు, రాజకీయనాకులు ,ప్రజా సంఘాలు,మేధావులు,మీడియా వారు మనం భారత దేశాన్ని ఇప్పుడు రక్షించకపోతే అభివృద్ధి శూన్యం అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్ మోజెస్, సూర్యాపేట నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ బొక్క ఏలీయా రాజు,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. పంది మార్కు,పాస్టర్ బానోత్ సుధాకర్, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పుల్లూరు బోయాజ్, పాస్టర్ ధరవత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు అధైర్య పడవద్దు

# అందరికీ పదవులు వస్తాయి

### డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

**సూర్యాపేట జిల్లా మహా:** కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు, మానాల మోహన్ రెడ్డి లు అన్నారు.శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు.అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు.నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు,నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు.గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాంగిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు.నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి



ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు.అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20 శాతం పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు. లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు.పదేండ్లలో జరిగిన అవినీతిలో జగదీష్ రెడ్డికి కూడా భాగం ఉందని సామాన్య వ్యక్తిగా ఉన్న జగదీష్ రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఎన్ హెచ్ 65 పై నిరంతరం ప్రమాదాలు

### గ్రామాలకు వెళ్లే రోడ్ల వద్ద వెంటనే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లాలో ఉన్న హైదరాబాద్ విజయవాడ వెళ్లే జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న మునగాల మండలం ముకుందాపురం చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామాలకు వెళ్లే రోడ్ల వద్ద వెంటనే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేలా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు శనివారం మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి గిద్దె రాజేష్ పాల్గొని మాట్లాడుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికలాంగుల హక్కుల కోసమే కాకుండా సమాజంలో సామాజిక సమస్యల పైన పోరాటానికి సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా హైదరాబాదు నుంచి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై పలు ప్రాంతాల్లో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం సర్వీస్ రోడ్ల లేక అనేక మంది అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరును మార్చుకొని జాతీయ రహదారులపై ప్రజల ప్రాణాలు కాపాడేలా అవసరమైన చోట అండర్ పాస్ బ్రిడ్జిల



నిర్మాణం సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో ఉన్న జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 జరుగుతున్న ప్రమాదాల ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు ఈ సమావేశంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ సంఘం సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ స్పెషల్ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్ విద్యార్థి సంఘం నాయకుడు రాగుల గోవర్ధన్ అనంత వెంకటేష్ నూక హరికృష్ణ గుండె నాగభూషణం విద్యార్థి సంఘం నాయకుడు కొర్ర రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

### మంత్రి కొండా సురేఖ.. ఆలయ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ.. కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

**వరంగల్ మహా ;** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ చేయడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ కాళ్లు చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, నిర్వాహకులు సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు. సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, విద్యా వికాసం కోసం, యువతి యువకులకు ఉపాధి కొరకు ఆలయ ఫౌండేషన్ వారు సేవలు అందిస్తున్నారని , ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలలో నిత్యవసర సరుకులను అందించారని, గత 12 సంవత్సరాల కాలం నుండి ట్రస్టు ద్వారా ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని అన్నారు. సేవే మార్గంగా ముందుకు పోతున్న క్రమంలో మహావీర్ సొసైటీ వారు భాగస్వాములు కావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కలచి వేస్తాయని, వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో కృత్రిమ అవయవాలు అందిస్తారని, అవి అధిక బరువు తో కూడుకొని ఉంటాయని, వాటిని వినియోగించుకోవడం దివ్యాంగులకు కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఈ ట్రస్ట్ ద్వారా అందించే పరికరాలు నాణ్యతతో పాటు తక్కువ బరువుతో దివ్యాంగులు వినియోగించుకునే విధంగా ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు. దివ్యాంగు లైనప్పటికీ అసాధ్యాలను సుసాధ్యం చేసిన వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారని అన్నారు. కరీంనగర్ స్థానికత్వం ఐనప్పటికీ సొంత గడ్డకు మంచి చేయాలన్న సంకల్పంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారి సేవలు మరువ లేనివని దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో నరహరి ఒకరని, అట్టడుగు స్థాయి నుండి ఉన్నతం గా ఎదిగారని, మారు మూల తండాల్లో అనేక వైద్య శిబిరాలు నిర్వహించారని పేదల కోసం వందలాది రక్త దాన శిబిరాలు నిర్వహించారని, వేలాదిమంది ది



వ్యాంగులకు కృతిమ అవయవాలతో పాటు ట్రై సైకిల్ లు, వీల్ చైర్లు వినికిడి యంత్రాలను అందజేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీ లలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారని, మంత్రి కొనియాడారు. కృత్రిమ పరికరాలు అమర్చుకున్న దివ్యాంగుల కు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సౌకర్యార్థం ప్రతి బుధవారం ఐదుగురు అవసరార్థులను హైదరాబాద్ లోని మహావీర్ సొసైటీ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

**సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి మాట్లాడుతూ**

ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి , వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్, బల్దియా మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన తన తండ్రి మరణం అనంతరం సాంప్రదాయం ప్రకారం కర్మ కార్యక్రమాలు నిర్వహించడం భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఏ కార్యం చేయాలన్న డబ్బే ప్రధానం అని భావించిన క్రమం లో ఈ సంస్థను నడిపిస్తున్న తన మిత్రులు, కుటుంబసభ్యులు, మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రాంతాల్లో కృత్రిమ అవయవాల క్యాంపు ను తన మిత్రుడి ప్రథమ వర్ధంతి సందర్భం గా నిర్వహించడం జరిగిందని, అప్పుడు 400 మందికి మహావీర్ సంస్థ ఆధ్వర్యం లో సంస్థ సెక్రెటరీ సహకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి తెలంగాణ అన్ని జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి 3 4 సం.లకు ఒకసారి పరికరాలను మార్చాలని అన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలకు అందిస్తున్నట్లు తెలిపారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ..**

అనంత శక్తుల సమ్మోహన కేంద్రాలు ఆలయాలు అని అలాంటి ఆలయాల ద్వారా ప్రశాంతత శక్తి వస్తుందని, ఈ ఫౌండేషన్ స్థాపకుల జీవితాలను మార్చడానికి దోహదం చేస్తాయని జన్మ తహ, ప్రమాదం లో అవయవాలను కోల్పోయినప్పుడు మానసిక ఒత్తిడి కలుగుతుందని ఇలాంటి యాంత్రీకరించిన పరికరాలు ఎక్కువ ధరకు లభించే క్రమం లో వాటిని ఏర్పాటు చేసుకోలేని తరుణం లో ఇలాంటి ఎన్ జీ ఓ ద్వారా మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. తదనంతరం అవసరార్ధులకు మంత్రి మేయర్ కలెక్టర్ కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్‌బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

# కొత్తరంగులతో తెలుగు రాజకీయ చిత్రపటం

**కాలచక్రం తిరుగుతున్న కొద్దీ రాజకీయ రంగం మరింత ఉత్కంఠగా మారుతోంది. అధికార మార్గాల్లో అడుగుల ముద్రలు, ప్రతిపక్షాల వ్యూహాల ప్రతిధ్వనులు, ప్రజల ఆశలూ-ఆకాంక్షల మధ్య తెలుగు రాష్ట్రాల రాజకీయ చిత్రపటం కొత్త రంగులతో మెరుస్తోంది. 2025 సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా కలిసిరాగా, పాలనాపరంగానూ పట్టు చిక్కింది. తెలంగాణ బ్రాండ్ ను పెంచేందుకు పరితపిస్తున్న సీఎం రేవంత్ కు గ్లోబల్ సమ్మిట్, మెస్సీ మ్యాచ్ లతో పాటు పెట్టుబడుల ప్రవాహం వంటివన్నీ కలిసొచ్చాయి. గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం, ప్రపంచ అందాల పోటీలతో పాటు మరెన్నో అద్భుత ఈవెంట్లను తెలంగాణ ప్రభుత్వం సింపుల్ గా నిర్వహించి ప్రశంసలందుకుంది. ఒక వైపు సీఎంగా రేవంత్‌కు రాజకీయంగా కలిసొచ్చిన ఏడాది... జూబ్లీహిల్స్ విజయం ఇచ్చిన తిరుగులేని పునాది... పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ శిబిరంలో వెల్లివిరిసిన ఉత్సాహం. కమల దళపతి నియామకంలో బీజేపీ ప్రదర్శించిన చాణక్య రాజకీయం. గులాబీ పార్టీకి కలిసి రాని కాలం, కవిత తిరుగుబాటుతో అంతపురంలో కలకలం.. వెరసి తెలంగాణ రాజకీయముఖచిత్రం 2025లో సరికొత్త మార్పులకు లోనైంది. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వ్యూహాత్మకంగా గ్రౌండ్‌లో పట్టు పెంచుకోగా కూటమి పాలన స్మూత్ గా సాగుతోంది. గ్రౌండ్ లో వైసీపీ ఇంకా తేరుకోలేదు. అధికారానికి అర్థాలు మారుతున్నాయి, ప్రతిపక్షానికి దిశలు వెతుక్కుంటున్నాయి, ప్రజల తీర్పు మౌనంగా మార్గనిర్దేశం చేస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయాల లోతులు, ఎత్తులు, మలుపులను విశ్లేషించే ఏఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

మాటల వెనుక మౌనం మౌనం వెనుక నిర్ణయాలు నిర్ణయాల వెనుక రాజకీయం ఇదే 2025 తెలుగు రాజకీయాల అసలైన స్వరూపం. కాలచక్రం తిరుగుతున్న కొద్దీ రాజకీయాలు కేవలం అధికార పోరాటం కాదు. ఒక వ్యూహాల యుద్ధరంగంగా మారుతున్నాయి. మాటల వెనుక మౌనం, మౌనం వెనుక నిర్ణయాలు, నిర్ణయాల వెనుక రాజకీయం ఇదే 2025 తెలుగు రాజకీయాల అసలైన స్వరూపం. ఈ సంవత్సరం తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు ఒక రౌండ్ అప్ మాత్రమే కాదు, రాబోయే దశాబ్దానికి దిశానిర్దేశం చేసిన కాలంగా మిగిలింది.

రేవంత్ రాజకీయం చాణక్యత్వానికి కొత్త నిర్వచనం. 2025లో తెలంగాణ రాజకీయాల కేంద్రబిందువు స్పష్టంగా రేవంత్ రెడ్డి. ఈ ఏడాది రేవంత్‌కు కలిసొచ్చింది. అదృష్టం కాదు. సమయోచిత నిర్ణయాలు, గ్రౌండ్ రీడింగ్, ప్రతిపక్షాల మైండ్ గేమ్‌ను అర్థం చేసుకున్న రాజకీయ చాణక్యం. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఒక సీటు గెలుపు మాత్రమే కాదు. అది రేవంత్ నాయకత్వంపై పార్టీకి వచ్చిన విశ్వాసం. ప్రజల్లో ఏర్పడిన స్టెబిలిటీ ఫ్యాక్టర్. ఒక నియోజకవర్గం గెలుపు ఒక ప్రభుత్వానికి ఊపిరి అన్నట్టు, ఈ విజయం తర్వాత పార్టీ డిసిప్లిన్, క్యాడర్ మోరల్ స్పష్టంగా మారాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. గ్రామ స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించినదానికన్నా మెరుగైన ఫలితాలు సాధించింది. ఇది రేవంత్‌కు ఢిల్లీ నుంచి గ్రామం వరకూ తన పట్టు పెంచింది.

**జీహెచ్ఎంసి విస్తరణ: రాజకీయమా? పరిపాలనా విప్లవమా?**

జీహెచ్ఎంసి విస్తరణ రాజకీయంగా ఇది ఒక మాస్టర్ స్ట్రోక్. నగర ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. గ్రామ-నగర రాజకీయ సమీకరణాలు మారతాయి. మున్సిపల్ పాలిటిక్స్‌లో కాంగ్రెస్‌కు కొత్త అవకాశాలు. సరిహద్దులు మారితే రాజకీయ గణితం మారుతుంది అన్న చాణక్య సూత్రాన్ని రేవంత్ ఆచరణలో పెట్టారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న కొన్ని అర్బన్ పాకెట్లు ఈ విస్తరణతో కొత్త సమీకరణల్లోకి వెళ్లే పరిస్థితి.



**2025లో తెలంగాణ రాజకీయాల కేంద్రబిందువు స్పష్టంగా రేవంత్ రెడ్డి. ఈ ఏడాది ముఖ్యమంత్రి రేవంత్‌కు కలిసొచ్చింది అదృష్టం కాదు. సమయోచిత నిర్ణయాలు, గ్రౌండ్ రీడింగ్, ప్రతిపక్షాల మైండ్ గేమ్‌ను అర్థం చేసుకున్న రాజకీయ చాణక్యం. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఒక సీటు గెలుపు మాత్రమే కాదు. అది రేవంత్ నాయకత్వంపై పార్టీకి వచ్చిన విశ్వాసం. ప్రజల్లో ఏర్పడిన స్టెబిలిటీ ఫ్యాక్టర్. ఒక నియోజకవర్గం గెలుపు ఒక ప్రభుత్వానికి ఊపిరి అన్నట్టు, ఈ విజయం తర్వాత పార్టీ డిసిప్లిన్, క్యాడర్ మోరల్ స్పష్టంగా మారాయి.**

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. గ్రామ స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించినదానికన్నా మెరుగైన ఫలితాలు సాధించింది. ఇది రేవంత్‌కు ఢిల్లీ నుంచి గ్రామం వరకూ తన పట్టు పెంచింది. 66 శాతం ఫలితాలు సాధించడం కాంగ్రెస్ రికార్డు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీకి గ్రామాలపై మొట్ట మొదటిసారి పట్టుచిక్కింది. పల్లె కదులుతున్నదన్న భయంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. పార్టీని ఎంతో కష్టపడి నిర్మాణం చేసిన కేసీఆర్.. ఇపుడు కళ్ళముందు పార్టీ నిర్మాణం దెబ్బతింటున్న పరిస్థితుల్లో మళ్ళీ నీళ్ళ ఎజెండా ఎత్తుకున్నారు. గ్రామాల్లో పట్టు కోల్పోకుండా, పూర్తిగా జారిపోకుండా చేసుకోవడమే ఇపుడు బిఆర్ఎస్ ఎజెండా.**

**తెలంగాణ బ్రాండ్ బిల్డింగ్ – పాలనతో పబ్లిసిటీ**

రేవంత్ పాలనలో తెలంగాణను కేవలం ఒక రాష్ట్రంగా కాదు, ఒక గ్లోబల్ బ్రాండ్ గా చూపించే ప్రయత్నం స్పష్టంగా కనిపించింది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లు, మెస్సీ మ్యాచ్ లాంటి వరల్డ్ క్లాస్ ఆకర్షణలు, గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం, ప్రపంచ అందాల పోటీలు అనేక ఈవెంట్ల నిర్వహణలో ఆర్భాటం తగ్గించి, డిగ్నిటీ పెంచిన తీరు ప్రభుత్వానికి పాజిటివ్ ఇమేజ్ తీసుకొచ్చింది.

**బీజేపీకి వ్యూహమే బలం**

తెలంగాణలో బీజేపీకి ఈ ఏడాది సీట్లు పెరగకపోయినా, కమల దళపతి నియామకం ఒక స్పష్టమైన చాణక్య ఎత్తు. ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కొనే బదులు సోషల్ నారేటివ్, జాతీయ ఎజెండా, హిందుత్వ రాజకీయాలపై ఫోకస్ పెంచింది. అధికారంలో లేకపోయినా అజెండా చేతిలో ఉంటే రాజకీయాలు నడుస్తాయి అన్న లైన్‌ను బీజేపీ ఫాలో అయింది.

**గులాబీకి గాయాల సంవత్సరం**

ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్‌కు 2025 చికాకుల కాలం. అంతర్గత అసంతృప్తులు, క్యాడర్‌లో అయోమయం, కవిత వ్యవహారం, పార్టీ అంతపురంలో కలకలం. బయట పెద్దగా కనిపించకపోయినా లోపల మరిగిన రాజకీయాలు పార్టీ భవిష్యత్‌పై ప్రశ్నలు వేస్తున్నాయి.

**ఆంధ్రప్రదేశ్: బాబు – గ్రౌండ్ నుంచి గవర్నెన్స్ వరకూ**

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ఈ ఏడాది పూర్తి స్థాయి రాజకీయ రీ-ఎంట్రీ చేశారు. గ్రౌండ్‌లో క్యాడర్‌ను బలపరచడం, కూటమి పాలనను స్మూత్‌గా నడిపించడం

పెట్టుబడులు, పరిపాలనపై ఫోకస్, దీంతో ప్రభుత్వం స్టేబుల్‌గా కనిపిస్తోంది. వైసీపీ మాత్రం ఇంకా గ్రౌండ్‌లో తేరుకోలేదు. నాయకత్వ లోటు, నారేటివ్ లేకపోవడం ప్రతిపక్షాన్ని బలహీనంగా మార్చాయి. అరిచిన నాయకుడు కాదు, ఆలోచించిన నాయకుడే చరిత్రను మార్చుతాడు. 2025 తెలుగు రాజకీయాలకు ఒక పరీక్షా కాలం. ఎవరు మార్పును అర్థం చేసుకున్నారో, ఎవరు కాలానికి తగ్గట్టు నడిచారో వారే ముందంజలో నిలిచారు. ఈ మార్పులన్నిటినీ లోతుగా, ఉదాహరణలతో, గ్రౌండ్ రియాలిటీతో అనుసంధానిస్తూ విశ్లేషించేది -

**ఏఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్.**

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999















# అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి

## ఉట్నూరు మండలం కుమ్మరి కుంటలో పర్యటన

- ఆదివాసీలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్ష
- వెయ్యి బ్లాంకెట్లు, 50 వాలీబాల్ కిట్ల పంపిణీ
- అందరూ చదవడం రాయడం నేర్చుకోవాలని సూచన
- 30 బస్సుల్లో విహార యాత్రకు తీసుకువెళ్తానని హామీ



**ఆదిలాబాద్, మహా :** ఆదివాసులు చదువుపై దృష్టి సారించాలని ,ఆదివాసీల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.శనివారం ఉట్నూరు మండలం కుమ్మరి కుంట గ్రామంలో జిల్లా పోలీసుల శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చలి కాలం దృష్ట్యా పేదలకు అగర్వాల్ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన వెయ్యి బ్లాంకెట్లను పంపిణీ చేసారు. యువత క్రీడారంగంలో అభివృద్ధి చెందాలని 50 వాలీబాల్ కిట్స్ అందజేసారు. వయసుతో సంబంధం లేకుండా ఆదివాసీలందరు అక్షర జ్ఞానాన్ని సంపాదించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి రాయడం నేర్చుకోవాలని, సంవత్సరంలోపు సంతకాన్ని నేర్చుకోవాలని సూచించారు. దానికి తగ్గ పుస్తకాలు పెన్నులు సామాగ్రిని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా టూరిజం శాఖ తరపున ఆదివాసీలు ప్రతి ఒక్కరికి 30 బస్సులలో హైదరాబాద్ విహార యాత్రకు తీసుకువెళ్తానని, ఆధునిక సమాజంలో అభివృద్ధి చెందిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని ఆకాంక్షించారు. ఇల్లు లేని గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, పూర్తిస్థాయిలో కరెంటు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తానని, భూ సమస్యలను ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని, రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి అందజేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సంస్కృతికి సంప్రదాయాలను కొనసాగిస్తూ అభివృద్ధిని సాధించాలని, మూఢనమ్మకాలను విశ్వసించవద్దని, ఎలాంటి వైద్య సహాయానికైనా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, గంజాయి లాంటి వాటిని పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, అమ్మకం లాంటివి చట్ట వ్యతిరేక పనులని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు విశ్వనాథన్ పెరుమాళ్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, గత ఏడు సంవత్సరాలుగా బ్లాంకెట్లు అందజేస్తున్న అగ్రవాల్ సేవా ట్రస్ట్ సభ్యులు రాజేష్ అగర్వాల్ కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ చేసిన పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి

**మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత**



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో నమోదు చేసుకోవాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టర్ భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు చేయాలని కోరారు. అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని సూచించారు. స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని చెప్పారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డాక్టర్ చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ వైద్యురాలు నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

**ఆదిలాబాద్ మహా :** బాల్య వివాహాల వల్ల అనేక అనర్ధాలు ఎదురవుతాయని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు.తల్లిదండ్రులు వయస్సుతో సంబంధం లేకుండా బాల్య వివాహాలు చేస్తున్నారని ఇది మంచిది కాదని చట్టరీత్యా నేరమన్నారు. శనివారం ష్యూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతి భాపులే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. బాల్య వివాహ 100 రోజుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా రంగోళి పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ క్రమంలో భారత దేశ చిత్రపటం వేసి అందులో బాల్. వివాహ్ ముక్త్ భారత్ క్యాప్షన్ తో వేసిన రంగోళి ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు. చిన్న వయస్సులో పెళ్లి చేస్తే అమ్మాయిలకు అనేక సమస్యలు వస్తాయని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. 2030 నాటికి బాల్య వివాహ ముక్త్ భారత్ గా చేయలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే ష్యూర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, దీనికి గాను కేసులు నమోదవుతాయన్నారు. ఈ విషయం గురించి తెలుసుకుంటు ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే 1098కు ఫోన్ చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎల్పీఓ రమేష్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ దివ్య, ష్యూర్ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, డీసీపీఓ సిబ్బంది పద్మ, ఫిజికల్ డైరెక్టర్ శైలజ, సూపర్వైజర్ సంపత్ కిరణ్, సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలి -మంత్రి జూపల్లి

**సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి హాజరు.. అంకిత భావంతో పని చేయాలని సూచన**




**నిర్మల్ మహా :** నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సర్పంచులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులకు ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ప్రజలు నమ్మకంతో గెలిపించిన సర్పంచులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీలకు నిధుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారదర్శకమైన పాలన ద్వారా పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. మహాత్మా గాంధీ కన్న కలల గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటంలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ, జిల్లా ఇన్చార్జులు రాంభూపాల్, అవేజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ ఆది, మాజీ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు ,పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**పాల్గొన్న బల్దియా కమిషనర్, అదనపు కలెక్టర్, అధికారులు**

**వరంగల్, మహా;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఇన్నర్ రింగ్ రోడ్ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో భాగంగా ఖిలా వరంగల్, ఉర్సు, ఎనుమాముల, గొర్రెకుంట ప్రాంతాల మీదుగా నిర్మాణంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు కారణంగా భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి తో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తి కావడం ద్వారా నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు సమగ్ర నగరాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుమా, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులను హరించవద్దు-టీయూడబ్ల్యూజే

- కొత్త జీవోపై నిరసన గళం
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- వినతి పత్రం సమర్పణ



**ఆదిలాబాద్ మహా :** హక్కుల సాధన కోసం జర్నలిస్టులు కదం తొక్కారు.అక్రిడిటేషన్ కార్డులలో కోత విధించే జీవో 252 ను సవరించాలని నినాదాలు చేస్తూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. శనివారం టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ.252ను తక్షణమే సవరించాలని సంఘం జిల్లా అధ్యక్షులు బేత రమేష్ డిమాండ్ చేశారు.లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని సవరించి పాత జీవో 239 ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఆర్టీసీ బస్ పాస్ లలకు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు.అనంతరం సమస్యలపై జిల్లా కలెక్టర్ రాజార్షి షా కు వినతిపత్రం సమర్పించారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా, ఏజెన్సీ మండలాలను దృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డుల ను కోత విధించవద్దని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలో నూ సాధ్యాసాధ్యాలను చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు, ఉపాధ్యక్షులు ఎంఏ అన్వర్, యూనియన్ నాయకులు పిట్ల రాము, సంతోష్, సుభాష్, వీరేష్, రమేష్, ప్రశాంత్, సతీష్, నామ్ దేవ్, రత్నాకర్, శ్రీనివాస్, దశరథ్, మహబూబ్ ఖాన్, రాజేశ్వర చారి, దేవ రెడ్డి, భూమేష్, తేజ జిల్లాలోని పలు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**జీఓ 252ను సవరించాలని కలెక్టర్ కు టీఎస్‌జేయూ వినతి**




**వరంగల్ మహా;** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీ ఓ ఎంఎస్ నెంబర్ 252 అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరిగే విధంగా ఉన్నదని అందులోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ వరంగల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం యూనియన్ ప్రతినిధులు కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసి, జీ ఓ ఎంఎస్ నెంబర్ 252 తో జర్నలిస్టులకు ఏర్పడే సమస్యలను వివరించడం తోపాటు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు, చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి జీ ఓ 252 లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీఎస్‌జేయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంది మోహన్, ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్, మీడియా ఇంచార్జ్ అవినాష్, నాయకులు కె మోహన్ రావు, అశోక్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్

**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 13 డివిజన్ లోని పారిశుద్ధ కార్మికులకు చలి కోట్లను కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి పంపిణి చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలి కోట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ భీమయ్య, జవాన్లు చుంచు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల పాత బకాయిలు చెల్లించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా**

**మంచిర్యాల, మహా :** ఆశా వర్కర్ల కు పాత జీత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్ల కు నెలకు 18 వేల రూపాయల వేతనం, 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. అదే విధంగా లెప్రసీ ఎండీఏ సర్వేలు ఇతరాత్ర విధులు, సేవలు నిర్వహించిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం కలగడం లేదని వాపోయారు. అనంతరం సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషికం పేరుతో ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేపించుకుంటున్నాయని అన్నారు. ఆందోళన పోరాటాలు చేస్తున్న ఆశా వర్కర్లతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. అలాకానిపక్షంలో తమ ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, నాగు భాయ్ పద్మ, ఎస్ వెంకట స్వామి, గోమాస ప్రకాష్, చల్లూరి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీ వచ్చిన ఆశా వర్కర్లు, కార్యాలయం ముందర ఆందోళన నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అందజేశారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు

### ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టండి

- రహదారి పై లైటింగ్, సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి
- మేయర్, కమిషనర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**హన్మకొండ మహా;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో శనివారం నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రోడ్డు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్ లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పటిష్ట చర్యలు తీసుకుంటామని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో రోడ్డు ప్రమాదాల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2025 వార్షిక సమావేశం

- కమిషనరేట్ పరిధిలో స్వల్పంగా పెరిగిన నేరాల సంఖ్య క్రైం
- క్రైం నియంత్రణకు మరింత కృషి చేస్తాం
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి క్రైం నియంత్రణ కై ప్రత్యేక కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. శనివారం హనుమకొండ భీమారం లోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. మొదటగా పోలీస్ కమిషనర్ వివిధ విభాగాల వారీగా 2025 వార్షిక నేరాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంత భద్రతలకు సంబంధించి నివేదిక లోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల సంఖ్య పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025 లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందని నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4, దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు అయ్యాయి. హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు కాబడ్డాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**మహిళల పై నేరాలు తగ్గు ముఖం**

మహిళల పై గత ఏడాదిలో 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం ఈ సంవత్సరంలో కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందని దీంతో మొత్తం మీద 3.6శాతం మహిళల పై నేరాలు తగ్గు ముఖం పట్టాయని పేర్కొన్నారు.

**రూ. 8 కోట్ల 62 లక్షల మత్తు పదార్థాలు పట్టివేత**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482 మందిని అరెస్టు చేయడంతో పాటు వీరి నుండి 8.62 కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని, ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్‌లకు సంబంధించి, 33కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు కాబడ్డారని, ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సోత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**ట్రాఫిక్ విభాగంలో నమోదైన కేసులు**

ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది జైలు శిక్ష విధించడం జరిగింది.

**సైబర్ క్రైమ్ లో నమోదైన కేసులు**

సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 630 కేసులు నమోదు చేయబడ్డాయని సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవిత ఖైదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిరది. గతే ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధింబడ్డాయని తెలిపారు.

**టాస్క్ ఫోర్స్ పనితీరు అభినందనీయం**

ప్రధానంగా నేరాల నియంత్రణలో టాస్క్ ఫోర్స్ పోలీసుల పనితీరు అభినందనీయమని ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పోటు సూమారు 14.80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. రాబోవు నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిసిపిలు రాజమహేంద్రనాయక్, ధార కవిత, ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు, ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు , ఆర్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

## షాద్ నగర్ చౌరస్తాలో యువ యువకుడి

# వినూత్న నిరసన ప్రదర్శన

షాద్ నగర్ చౌరస్తాను విస్తీర్ణం చేయాలంటూ ప్లకార్డ్ లతో నిరసనకు దిగిన ఆర్ ఎన్ రాము

షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు గతంలో అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు..?

ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని అర్ధనగ్న ప్రదర్శనకు దిగిన ఆర్ ఎన్ రాము

అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించకుంటే షాద్ నగర్ చౌరస్తాలో భారీ ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తానంటూ హెచ్చరిక



**షాద్ నగర్. మహా:** షాద్ నగర్ పట్టణ చౌరస్తాను విశాలంగా చేయాలంటూ ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆర్ ఎన్ రాము అర్ధనగ్న ప్రదర్శనకు దిగారు. శనివారం షాద్ నగర్ పట్టణ యువ నాయకుడు షాద్ నగర్ ముఖ్య కూడలి వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. చౌరస్తా విస్తీర్ణకు గతంలో అధికారులకు విన్నవించారు. అధికారులు స్పందించకుంటే నిరసన ఉధృత్తం చేస్తానని గతంలో హెచ్చరించారు. హెచ్చరించిన మాదిరిగానే నేడు షాద్ నగర్ నడిబొడ్డున అర్ధనగ్న ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు లేక ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే చౌరస్తాను విస్తరిస్తారని అధికారులను సూటిగా ప్రశ్నించాడు. చౌరస్తాను విస్తరణ చేయండి మహాప్రభో, కాపాడండి మా ప్రాణాలను అంటూ ప్లకార్డులను ప్రదర్శించి అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీశాడు.గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయాయని, ఇటీవల పట్టణానికి చెందిన తండ్రి కూతుర్లు మచ్చేందర్, మైత్రిలు గత జులై 26న నడి చౌరస్తాపై దిక్కులేని చావు చచ్చారని ఇంకా ఎంతోమంది ప్రాణాలు పోతే స్పందిస్తారని ఘాటుగా విమర్శించారు.కొంతమంది క్షతగాత్రులై అంగ వికలాంగులు అయ్యారని ఇంత జరుగుతున్న స్థానిక మున్సిపాలిటీ ఇతర శాఖల అధికారులు ఏమాత్రం ప్రతిస్పందించడం లేదని ఆర్. ఎన్ రాము ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో స్థానిక మున్సిపాలిటీలో అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో, తాహసిల్దార్ కార్యాలయంలో, అదేవిధంగా మునిసిపల్ రాష్ట్ర కార్యాలయంలో ఉన్నత అధికారికి సైతం లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో ఫిర్యాదు చేసిన సమయంలో చౌరస్తా విస్తరణకు ఇంకా ఎంత సమయం పడుతుంది అంటున్నారే తప్ప నిజమైన విషయాన్ని తెలియపరచడం లేదని అన్నారు. ఆర్ అండ్ బి కార్యాలయంలో అధికారులను ప్రశ్నిస్తే అది మాకు సంబంధం లేదు మున్సిపల్ కార్యాలయంలో పెండింగ్ లో ఉంది అక్కడ అడగాలని చెబుతున్నారన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కార్యాలయంలో అధికారిని అడిగితే విస్తరణ పనులపై కేసు ఉందని వెల్లడించారు. కేసు వివరాలు తెలియపరిస్తే న్యాయస్థానంలో జడ్జిని ప్రాధేయపడి రోడ్డు విస్తరణకు న్యాయం చేయమని కోరుతామని విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించకుంటే నిరసనలు భారీ ఎత్తున ఉదృక్తం చేస్తానని హెచ్చరించారు.

# పేదరికాన్ని జయించాలంటే చదువే ఆయుధం

- దేశంలోనే వివత్తులు వచ్చినప్పుడు ఎన్టీఆర్ బాసటగా నిలిచింది
- ఎన్టీఆర్ ట్రస్ట్లో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో స్థిరపడ్డారు
- ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు
- గండిపేట కుటీరంలోని ఎన్టీఆర్ విద్యాసంస్థలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**మొయినాబాద్ మహా:** గండిపేట కుటీరానికి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని... ఇక్కడి రావడం ద్వారా పాతజ్ఞాపకాలు గుర్తుకువచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ మోమోరియల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ నారా భువనేశ్వరీ తనకు పోటీగా వస్తున్నారని నవుతూ అన్నారు. మండలంలోని హిమాయత్ నగర్ లోని ఎన్టీఆర్ విద్యాసంస్థల వార్షికోత్సాలు శనివారం రాత్రి జరిగాయి. ఈ వేడుకలకు చంద్రబాబునాయుడు, ఆయన సతీమణీ ఎన్టీట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరీతో కలిసి పాల్గోని మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో అగ్రగ్రామిగా నిలిచేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకు పోవాలనే తన ఆకాంక్షన్నారు. 2047లో వికసిత్ భారత్ను మనం తయారు చేసుకుంటుంన్నామన్నారు. గండిపేట కుటీరానికి రావడంతో తనకు పాతజ్ఞాపకాలు గుర్తుకు వసు _న్నాయని.. అప్పట్లో రాజకీయ నాయకులకు శిక్షణ తరగతులు ఇచ్చే వారని ప్రస్తుతం విద్యబుద్ధులు నేర్పించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం ఇక్కడ మహావృక్షంగా ఈ సంస్థలు ఎదిగాయని పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇప్పటి వరకు ట్రస్టు పెట్టి సేవా కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ప్రతి దేశంలో తెలుగువాళ్లు 30 శాతం ఉన్నారని అది తెలుగుదేశం యొక్క గొప్పతనమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా చేయడమే లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు ట్రస్ట్ ద్వారా 9 లక్షల మందికి రక్తాన్ని ఉచితంగా అందించడం జరిగిందని అన్నారు.రూ. 22 కోట్ల రూపాయలతో దేశంలో విపత్తులు వచ్చిన ఆదుకున్నామని గుర్తుచేశారు. ఏపీలో మహిళ ఆధారిత కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. మారు ప్రాంతాల్లో ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా రాజకీయ కక్ష్యసాధింపు చర్యలు మృ తి చెందిన వారికి కుటుంబాల పిల్లలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత విద్య, వసతి కల్పించడం జరిగిందని చెప్పారు. అందరికి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఇర్కుడ చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ట్రస్లో చదివే విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారువిద్యార్థులు అనుకున్న లక్ష్యసాధన కోసం పట్టుదలతో ముందుకు వెళ్లాలి.... విద్యార్థులు అనుకున్న లక్ష్యసాధన కోసం పట్టుదలతో ముందుకు వెళ్ళే జీవితంలో సాధించలేనిది ఏమిలేదని చంద్రబాబు అన్నారు. పిలల భవిష్యతును బంగారు భవిష్యతుగా తీర్చిదిద్దేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి సహాయ సహకారం అందిస్తామని చంద్రబాబు అన్నారు. విజ్ఞానం ఎరి సొత్తు కాదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని అన్నారు. పోటి అనేది ప్రపంచంలోనే అనునిత్యం పోటిగానే ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు పికపక్ కాకపోతే పిల్లలు ఆన్లైన్లో చదువుకొని ఉపాధ్యాయులకే క్లాసులు చెప్పే స్థాయికి వస్తారన్నారు. నాలెడ్జ్ వారి సొత్తు కాదన్నారు. ఎన్టీఆర్ సమాజంలో సామాజికి న్యాయం విద్య, వైద్య కోసం పనిచేశారని చె ప్పారు. ఈ సందర్భంగా చంద్ర బాబు తెలుగులోనే మాట్లాడారు. అందరూ ఆంగ్లంలో మాట్లాడితే నేను తెలుగు గడ్డపై పుట్టానని తెలుగులోనే ప్రసంగిస్తానని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన విద్యార్థినీలు పలు సంస్కృతీక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు ఆయన సతీమణీ, ఎన్టీఆర్ మోమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ చైర్మన్ నారా భువనేశ్వరీ, హెరిటెజ్ ఫుడ్స్ కంపనీ డైరెక్టర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎన్టీఆర్ మోమోరియల్ ట్రస్టీ క్రిష్ణన్ వెంకటచారి, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రాజేంద్రకుమార్, తదితరులు హాజరుకానున్నట్లు సీఓఓ గోపి తెలిపారు.

**చంద్రబాబును కలిసి స్థానిక నాయకులు**

ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కంజర్ల భాస్కర్, మాజీ ఎంపీపీ ముదిగొండ అనిత శ్రీహరి యాదవ్. కొమ్మడి వెంకట్రెడ్డి, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గొడుగు యాదవ్, మోర శ్రీనివాస్ తదితరులు కలిశారు.

## దారి తప్పిన పశువులు గోశాలకు తరలింపు!

బండలేమూర్ గ్రామ కార్యదర్శి పాండురంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** బండలేము గ్రామంలోని పంట పొలాల వద్దకు వచ్చిన గుర్తు పశువులు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండలేమురు గ్రామ పరిధిలోని పంట పొలాల వద్దకు దారిదప్పి వచ్చిన పశువులను మూడు రోజులలో సంబంధిత రైతులు వచ్చి తీసుకెళ్లాలని లేని యెడల వాటిని గోశాలకు తరలిస్తామని, బండ లేమూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా గుర్తుతెలువని పశువులు బండలేమురు అడవి ప్రాంతంలో ఉంటూ రైతులు వేసిన పంటలను నాశనం చేస్తూ తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ఇట్టి పశువులను ఇక్కడి నుంచి తరలించాలని రైతులు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. వారం రోజుల క్రితం బండలేమురు పంట పొలాల వద్దకు వచ్చిన సుమారు 15 పశువులను రైతులు బంధించి, అట్టి పశువులు గ్రామపంచాయతీ ఆధీనంలో పెట్టడం జరిగింది. ఈ పశువులకు సంబంధించిన యజమానులు చుట్టుముట్టు గ్రామాలలో ఉంటే మూడు రోజుల్లో బండాలేమూరు గ్రామానికి వచ్చి, అట్టి పశువులను తీసుకపోవాలని కోరారు. లేనియెడల వాటిని మూడు రోజుల తర్వాత గోశాలకు తరలిస్తామని చెప్పారు. కావున సంబంధిత సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయము ఆయా గ్రామాల్లో దండోరా వేసి, రైతులకు తెలియజేయాలని ప్రకటనలో కోరారు.

## మల్లయోధులు తమ ప్రతిభను చాటుకునే అవకాశం....





నార గుడెం మల్లారెడ్డి

**రాజేంద్రనగర్, మహా ;** సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు 3వ రోజు అత్తాపూర్ రాంబాగ్ గ్రౌండ్లో జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కుస్తీ పోటీలను శనివారం ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్వహిస్తున్న 7వ రాష్ట్ర స్థాయి కుస్తీ (మల్లయుద్ధం) పోటీలు 2025 డిసెంబర్ 26న ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 350 మంది మల్ల యోధులు (కుస్తీ క్రీడాకారులు) తమ ప్రతిభను ఈ పోటీల్లో చాటుకుంటున్నారు. సర్దార్ పటేల్ స్మారకార్థం ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహించారు. కుస్తీ (మల్లయోధుల) క్రీడాకారులను ప్రోత్సహించ డానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా క్రీడాకారులకు ఈ వేదిక ఉపయోగపడుతుంది. ఈ క్రీడా పోటీలు యువ క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, భారత సంప్రదాయ క్రీడ అయిన కుస్తీని భవిష్యత్తు తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, గౌరిగే రాజు, మోండ్ర కొమురయ్య, మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, మహాలింగం గౌడ్, ఎస్. బీ, హరినాథ్, సోల్కర్ రెడ్డి, లకన్, భాస్కర్ రెడ్డి, ఎస్ మల్లారెడ్డి, బీ శ్రీనివాస్ యాదవ్, యంబాలు, శ్రీకాంత్, పవన్, భారత్, శివ, సాబాధ విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, ఎస్ వెంకటేష్, పి సందీప్ ముదిరాజ్, కే దేవేందర్, కే.సత్యం, వంశీ యాదవ్, హరికిషన్, విజయ్ రావుత్, , కాకులారం కృష్ణ, లింగం, రుకేష్, విజయ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి సర్కిల్ ప్రజలపై జలమండలి భారీ నీటి బిల్లుల కొరడాపై

## నిరసన తెలిపిన భాజపా నాయకులు, కార్యకర్తలు

నీటి బిల్లులను రద్దు చెయ్యాలని డిజిఎం శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందించిన నాయకులు



**గండిపేట,మహా:** నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ, నెక్నాంపూర్, గండిపేట్, మరియు కోకాపేట డివిజన్లలో జలమండలి అధికారులు జారీ చేసిన భారీ నీటి బిల్లులపై నార్సింగి సర్కిల్ ప్రజలు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మణికొండలోని జలమండలి కార్యాలయం లో డీజీఎం శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం మహేష్, మేనేజర్ రామకృష్ణారెడ్డిలకు నార్సింగి సర్కిల్ భాజపా నాయకులు నీటి బిల్లులను రద్దు చెయ్యాలని నిరసన తెలుపుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 సెప్టెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు, అంటే సుమారు 56 నెలల బిల్లులను ఒకేసారి జారీ చేయడంతో ఒక్కో వినియోగదారునిపై 70,000 నుండి 90,000 వరకు ఆర్థిక భారం పడిందన్నారు. భారీ మొత్తంలో వచ్చిన 56 నెలల బిల్లులను తక్షణమే రద్దు చేస్తూ, ఉచిత మంచినీటి పథకాన్ని వర్తింపచేస్తూ పాత జి.ఎచ్.ఎం.సి పరిధిలో అమలవుతున్న నెలకి 20,000 లీటర్ల ఉచిత మంచినీటి సరఫరా' నియమాన్ని మున్సిపాలిటీ ల నుండి నూతనంగా ఏర్పడిన డివిజన్లకు కూడా వర్తింపజేయాలన్నారు. పాత జి.ఎచ్.ఎం.సి ప్రజలకు ఒక న్యాయం, మున్సిపాలిటీ ప్రజలకు మరొక న్యాయమా అని నాయకులు అధికారులను ప్రశ్నించారు. అక్రమంగా వేసిన పాత బిల్లులను రద్దు చేసి, ఉచిత నీటి పథకాన్ని వర్తింపజేస్తూ కొత్త బిల్లులను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు డి. లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, నార్సింగి మరియు మణికొండ అధ్యక్షులు నాగేష్, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల డిప్యూటీ కమిషనర్ గా సత్యనారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా సత్యనారాయణ రెడ్డి, పదవి బాధ్యతలు చేపట్టారు. గత నెల రోజులుగా జిహెచ్ఎంసి పరిధిలో విలీనం చేసిన మున్సిపాలిటీలను కార్పొరేషన్ లతో జిహెచ్ఎంసి విస్తరించడం జరిగింది. ఈ మేరకు ఏడు జోన్లు 30 సర్కిల్ గా ఉన్న జిహెచ్ఎంసి, విస్తరణలో భాగంగా 12 జోన్లు 60 సర్కిలతో పాలన చేపట్టనుంది. ఈ మేరకు 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు శంషాబాద్ జోన్ లోని ఆదిభట్ల సర్కిల్ కు నూతన డిప్యూటీ కమిషనర్ గా బి సత్యనారాయణ రెడ్డిని, నియమించడంతో ఆయన శనివారం సర్కిల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తానని, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. గతంలో డిప్యూటీ కమిషనర్గా విధులు నిర్వహించిన బాలకృష్ణ బదిలీపై మాదాపూర్ సర్కిల్ కు వెళ్లడం జరిగింది.

జిహెచ్ఎంసిలో విలీనమైన అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న

## కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి
వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్



**రాజేంద్రనగర్ మహా :** రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా జోనల్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనేపు ప్రభ, శంషాబాద్ మండల ఏఐటిసియు సీనియర్ నాయకులు నర్రాగిరి, ఏఐటియుసి సీనియర్ నాయకులు ఆర్ యాదగిరి, జోనల్ కమిషనర్ కే చంద్రకళ కి కార్మికుల సమస్యల పై వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జల్ పల్లి, శంషాబాద్ సర్కిల్ లలో పనిచేస్తున్న కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్ ని కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తామన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరుస్తాం

క్లబ్ అధ్యక్షులు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి



**ఆమనగల్లు, మహా:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో కళ్యాణి గార్డెన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సమావేశం ఏర్పాటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి క్లబ్ మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి, లయన్ జూలూరి రమేష్ బాబు,రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి,రీజియన్ చైర్మన్ లయన్ సంపత్,జనార్దన్ రెడ్డి,జోన్ చైర్మన్ జూలూరి లింగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.క్లబ్ అధ్యక్షులు లయన్ కె గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్బు సభ్యుల సహకారం తోటి క్లబ్ సేవలు విస్తృ త పరుస్తామని ఆయన అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఆకలితో అలమటిస్తున్న వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిల్స్ అండ్ విల్స్ ద్వారా క్లబ్ క్లబ్బు సభ్యుల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. పేద ప్రజలకు అండగా లయన్స్ క్లబ్ సేవలు అందేలా చూస్తామని ఆయన అన్నారు. క్లబ్బు చేస్తున్న సేవా కార్యక్రమాలకు సూచనలు సలహాలు ఇస్తున్న క్లబ్బు సభ్యులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలు కాకుండా రాజకీయపరంగా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి సర్పంచ్గా ఎన్నికైన లయన్ సభ్యుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి గారిని, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్గా ఎన్నికైన లయన్ సభ్యులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారిని,కడ్తాల గ్రామ వార్డు సభ్యులగా ఎన్నికైన లయన్ సభ్యుడు ముత్తు కృష్ణను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన మాజీ గవర్నర్ లయన్ జూలూరు రమేష్ బాబుని లయన్స్ క్లబ్ ఆమనగల్లు ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు జిల్లా చైర్మన్ మిట్టపల్లి అంజయ్య సునంద, ఓంకారం,ఎం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, లయన్స్ క్లబ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి,యాదయ్య గుప్తా, కండేసత్యం,వెంకటరెడ్డి,బైరి కరుణాకర్ రెడ్డి, జంగారెడ్డి,నరేందర్ రెడ్డి, కటిక శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి కొండారెడ్డి, పాండు రెడ్డి,జహంగీర్ అలీ,చేకూరి వెంకటేష్,నేతి వినోద్,జల్కం రమేష్, బందే రాజేందర్, సంపత్,అల్లాజిగౌడ్, కొరివి వెంకటయ్య, జూలూరు రమేష్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ మహేశ్వరరెడ్డి,డాక్టర్ కృష్ణ, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్తోనే సాధ్యం:పత్య నాయక్



**ఆమనగల్లు, మహా :** అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్ అన్నారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బస్తీ బాట కార్యక్రమం ఆరవ వార్డులో కొనసాగింది. బిఆర్ఎస్ నాయకులు వార్డు లోని కాలనిలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు.గత ఎన్నికల్లో మున్సిపాలిటీలో బీజేపీ పాలక వర్గానికి అవకాశం ఇచ్చారని అమనగల్లు అభివృద్ధి పై ఆ పాలకవర్గం ఎన్నడూ పట్టించుకోలేదాన్నారు.ఆమనగల్లు సమస్యలు నెరవేరాలన్న అమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్న బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధికారంలోకి రావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అవకాశం వస్తే తద్వారా మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుని ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా పత్య నాయక్ పిలుపునిచ్చారు.బస్తీ బాట కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంగళి రఘు,ఎనుమల్ల రమేష్,బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వద్దె వెంకటేష్,వరికుప్పల గణేష్, కొమ్ము ప్రసాద్,తోట కృష్ణ యాదవ్,మార్కెట్ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య,వడ్డెమోని శివకుమార్,నాగిళ్ళ జగన్,నిరంజన్,చాంద్ పాషా,జంతుక కిరణ్,మహేష్ నేత,శివ,రాములు,శంకర్ నాయక్,గోపి,జంగయ్య,గణేష్ నాయక్,ఆంజనేయులు,గిరి,శ్రీకాంత్ నాయక్,రాములు,మహిళలు లలితమ్మ,విమలమ్మ,అమృతమ్మ,వెంకటమ్మ,సుగుణమ్మ,భాగ్యమ్మ,అలివేలు,అండాలు, ఈదమ్మ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా గ్రామాభివృద్ధి



**ఆమనగల్లు, మహా:** గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కడ్తాల సర్పంచ్ రాయికంటి బిక్షపతి అన్నారు. శనివారం కడ్తాల గ్రామ పంచాయతీలో పలు కాలనీలో ఆయన పర్యటించి విధి లైట్లు, డ్రైనేజీ సమస్యలను తొలగించారు.ఈ సందర్భంగా రాయికంటి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు పాలకవర్గం సమిష్టిగా పని చేస్తుందని తెలిపారు.




## ధ్యాన సాధనతో మనస్సు స్థిరత్వం, జ్ఞానం

**ఆమనగల్లు, మహా:** ధ్యాన సాధన చేస్తే మనస్సు స్థిరత్వం, జ్ఞానం కలుగుతుందని, ప్రతి ఒక్కరి జీవితం శ్వాసపైనే ఆధారపడి ఉంటుందని పీఎస్ఎస్ఎం సభ్యురాలు, ధ్యాన గురువు పరిణిత పత్రి అన్నారు. కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 7వ రోజు నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాద ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు యోగా ఆసనాలు, ప్రాణాయం, ముద్రలు, చక్రాలు వంటి గురించి అద్భుతంగా వివరించి వాటిపై ధ్యానులకు చక్కటి అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు తప్పకుండా యోగా, ప్రాణాయం, ధ్యానం చేయాలని సూచించారు.వేదపఠనం చేసి ధ్యానులకు చక్కటి వేద జ్ఞానాన్ని అందించారు. సంగీత నాద ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో ధ్యానులు పాల్గొని ఎంతో ఉత్సాహంగా ధ్యాన సాధన చేసి నృత్యాలు చేసి సందడి చేసారు.ధ్యాన మహా యాగంలో బ్రహ్మర్షి పత్రీజీ, స్వర్ణమాల పత్రీ వీడియా సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి.వీడియా సందేశాలు అందరికి అద్భుతమైన జ్ఞానాన్ని అందించాయి. అనంతరం పత్రీజీ కూతురు పరిణత పత్రీ, బ్రహ్మర్షి పత్రీజీ దివ్య సందేశం గురించి వివరించారు. మనం చేసేది ఏదైనా ఎక్కువ, తక్కువ కాకుండా చూడాలని తెలిపారు. ధ్యానం చేస్తేనే బుద్ధుడవుతాడని, సకర్మలు చేస్తే ఫలితం పొందుతామని, ఉన్నదాంట్లో సంతృప్తి చెందాలన్నారు.. సరికాని ఆలోచలను సరైన స్థితికి తీసుకెళ్లడమే ధ్యానమన్నారు. ఈ ధ్యాన మహా యాగంలో పలు అద్భుత పుస్తకాలను ఆవిష్కరిస్తున్నారు. మహారాష్ట్ర మ్యాగజైన్ ను పత్రీజీ కూతురు పరిణిత పత్రీ, పిరమిడ్ మాస్టర్లు కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రెడిట్ స్కోర్‌తో అప్పు!?

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ సౌకర్యాన్ని మెరుగుపరచడం ద్వారా సమగ్ర ఆర్థిక వృద్ధిని సాధించవచ్చని ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భావిస్తున్నాయి. ఈ క్రమంలో క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు (సీఐసీ) ప్రతిపాదించిన 'గ్రామీణ క్రెడిట్ స్కోర్'(GCS)లో నాన్‌క్రెడిట్ డేటాను చేర్చాలనే ఆలోచన కీలకంగా మారనుంది.



**బడ్జెట్ ప్రతిపాదనలు**

202526 కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకమైన 'గ్రామీణ క్రెడిట్ స్కోర్(GCS)' ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆదేశించింది. దీన్ని అనుసరించి సిబిల్, ఈక్విఫాక్స్, ఎక్స్‌పీరియన్ వంటి ప్రముఖ సీఐసీలు తమ సొంత గ్రామీణ క్రెడిట్ స్కోర్‌లను రూపొందించడం ప్రారంభించాయి. ప్రస్తుతం ఈ స్కోర్లు కేవలం గతంలో తీసుకున్న అప్పుల చెల్లింపులు, క్రెడిట్ మిక్స్, వినియోగం వంటి సంప్రదాయ పారామీటర్ల ఆధారంగానే లెక్కించబడుతున్నాయి.

**నాన్ క్రెడిట్ డేటా ఆవశ్యకత**

గ్రామీణ ప్రాంతాల్లోని మెజారిటీ ప్రజలు 'థిన్ ఫైల్' కేటగిరీ కిందకు వస్తారు. అంటే వీరికి గతంలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న చరిత్ర చాలా తక్కువగా ఉంటుంది లేదా అసలు ఉండదు. కేవలం రుణ చరిత్రపైనే ఆధారపడితే, వీరికి బ్యాంకులు అప్పు ఇవ్వడానికి వెనుకాడతాయి. ఈ అడ్డంకిని అధిగమించడానికి సీఐసీలు ఆర్‌బీఐ, ప్రభుత్వాన్ని నాన్ క్రెడిట్ డేటా వినియోగానికి అనుమతించాలని కోరుతున్నాయి. ఇందులో ప్రధానంగా..

**విద్యుత్తు బిల్లుల చెల్లింపులు**

**నీటి పన్ను, గ్యాస్ సిలిండర్ చెల్లింపులు**

ల్యాండ్‌లైన్, మొబైల్ బిల్లులు వంటి యుటిలిటీ చెల్లింపులను పరిగణనలోకి తీసుకుంటారు.

**ప్రయోజనాలు**

యుటిలిటీ బిల్లుల చెల్లింపు రికార్డులను క్రెడిట్ స్కోర్‌లో చేర్చడం వల్ల చాలానే ప్రయోజనాలు ఉన్నాయి. ఒక వ్యక్తి క్రమం తప్పకుండా విద్యుత్ లేదా మొబైల్ బిల్లులు చెల్లిస్తున్నారంటే, అతనికి ఆర్థిక క్రమశిక్షణ ఉందని అర్థం. ఇది రుణగ్రహీత 'క్రెడిట్‌వర్తినెస్'ను అంచనా వేయడానికి సహాయపడుతుంది. గతంలో బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న వారికి కూడా క్రెడిట్ స్కోర్ లభించడం వల్ల వారు సులభంగా రుణాలు పొందవచ్చు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణగ్రహీతల ప్రవర్తనను లోతుగా విశ్లేషించడం ద్వారా మొండి బకాయిల ముప్పును తగ్గించుకోవచ్చు.

**చట్టపరమైన, సాంకేతిక సవాళ్లు**

ప్రస్తుతం సీఐసీలు 2005 క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) యాక్ట్ (CICRA) పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రస్తుత నియమాల ప్రకారం, కేవలం ఆర్థిక లావాదేవీల డేటాను మాత్రమే సేకరించే వీలుంది. నాన్ క్రెడిట్ డేటాను వాడాలంటే ఈ చట్టపరమైన నిబంధనల్లో మార్పులు లేదా ప్రత్యేక అనుమతులు అవసరం. అందుకే సీఐసీలు తమ అభ్యర్థనలో సీఐసీఆర్ఏ చట్ట పరిధిని గౌరవిస్తూనే, కాలానుగుణంగా మార్పులు చేయాలని కోరుతున్నాయి. గ్రామీణ భారతం డిజిటల్ చెల్లింపుల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో యుటిలిటీ బిల్లుల వంటి డేటాను క్రెడిట్ స్కోరింగ్‌లో చేర్చడం అనేది ఒక విప్లవాత్మక నిర్ణయం అవుతుంది. ఇది కేవలం బ్యాంకులకే కాకుండా చిరు వ్యాపారులు, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు సరసమైన వడ్డీకి రుణాలు అందేలా చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై సానుకూల నిర్ణయం తీసుకుంటే అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది.

# జాబితాలో భారీ ప్రక్షాళన.. రెండు కోట్లపై మాటే!

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)ప్రక్రియ ముగిసింది. ఓటర్ల జాబితాలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ భారీ కసరత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించనున్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో మొత్తం ఓటర్లలో దాదాపు 18.7 శాతం మంది పేర్లు గల్లంతు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. డిసెంబర్ 31న ఎన్నికల కమిషన్ అధికారికంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నది. ఈ భారీ కసరత్తుకు సంబంధించి అధికారులు గణాంకాలను వెల్లడించారు. తొలగించిన పేర్లలో దాదాపు 1.25 కోట్ల మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు బూత్ లెవల్ అధికారులు గుర్తించారు. అలాగే సుమారు 45.95 లక్షల మంది ఓటర్లు మరణించగా, 23.59 లక్షల మంది పేర్లు రెట్టింపు (డూప్లికేట్) అయినట్లు నిర్ధారించారు. మిగిలిన వారిలో సుమారు 84 లక్షల మంది ఓటర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడం (మిస్సింగ్) గమనార్హం. ముఖ్యంగా రాజధాని లక్నోలోనే ఏకంగా 12 లక్షల మంది



ఓటర్ల పేర్లు గల్లంతైనట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అటు అధికార యంత్రాంగం, ఇటు రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల పారదర్శకత కోసమే ఈ చర్యలు చేపట్టామని అధికారులు చెబుతుండగా, క్షేత్రస్థాయిలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని పౌర సంఘాలు కోరుతున్నాయి. లక్నో పరిధిలోని మలిహాబాద్, మోహన్‌లాల్‌గంజ్ తదితర నియోజకవర్గాల్లో 83 శాతం మంది దరఖాస్తులు సమర్పించగా, లక్నో కంటోన్మెంట్ వంటి పట్టణ ప్రాంతాల్లో ఈ శాతం తక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చట్టబద్ధంగా అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు ఎన్నికల సంఘం తగిన సమయాన్ని కేటాయించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. డిసెంబర్ 31న ప్రకటించనున్న ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే 2026, జనవరి 30లోపు ఓటర్లు ఫిర్యాదు చేయవచ్చు. తుది ఓటర్ల జాబితాను 2026, ఫిబ్రవరి 28న అధికారికంగా వెల్లడించనున్నారు. ఈ భారీ మార్పులు 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏమేరకు ప్రభావితం చేస్తాయనేది ఆసక్తి రేకెత్తిస్తోంది.

# మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ: సీడబ్ల్యూసీలో ఖర్గే

**ఢిల్లీ:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో జరుగుతున్న ఈ భేటీకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, దిగ్విజయ్ సింగ్, ఇతర సీనియర్‌లు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వీబీ జీ రామ్ జీ మార్చడంపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మహాత్మా గాంధీ పేరును బీజేపీ ప్రభుత్వం తుడిచి వేసే ప్రయత్నం చేస్తుందని మండిపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపైనే దేశవ్యాప్త పోరాటాలు చేయాలని నిర్ణయించింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు. పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే. యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం. అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు. హయాంలో అమలైన హక్కులను కావాలనే కూల్చేస్తున్నారు. పని హక్కు మీద మోదీ సర్కార్ చేస్తున్న క్రూర దాడి ఇది. పేదల కంటే కార్పొరేట్ల లాభాలే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యం. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనే.. ఎంజీఎన్ఆర్ఈజీఏ MGNREGAపై దేశవ్యాప్త పోరాటం అవసరం. కాంగ్రెస్ ప్రజా ఉద్యమానికి సిద్ధం. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం'' అని ప్రకటించారాయన. అలాగే.. ఈడీ, ఐటీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులపై కుట్ర జరుగుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనారిటీల పేర్లు తొలగించొద్దు. నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయ పోరాటం కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది. అలాగే.. దేశంలో సామరస్యం దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ 'సంస్థా శ్రీజన్ అభియాన్' కొనసాగుతోంది. ఇప్పటికే 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తి అయ్యింది. బూత్ స్థాయి వరకూ పార్టీ బలోపేతం చేస్తాం. 2026లో జరగబోయే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని ఖర్గే అన్నారు. చాలాకాలంగా కాంగ్రెస్ కీలక సమావేశాలకు సైతం దూరంగా ఉంటూ.. హాట్ టాపిక్‌గా మారిన తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఎట్టకేలకు ఇవాళ సీడబ్ల్యూసీ భేటీకి హాజరయ్యారు. ఆ సమయంలో మీడియా కెమెరాలు ఆయన వైపే తిప్పాయి. దీంతో ఆయన వేగంగా పరిగెత్తుకుంటూ డోర్ దాకా వెళ్లారు. అక్కడ నుంచి అందరి చూస్తూ నమస్కారం చేసి లోపలకు వెళ్లిపోయారు. అంతకు ముందు.. ఇందిరా భవన్ ప్రాంగణంలో కనిపించిన ప్రతీ ఒక్కరికీ షేక్‌హ్యాండ్ ఇస్తూ చిరునవ్వుతో పలకరించారాయన. గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక లైన్ అంశాలపై మాట్లాడుతున్న ఆయన.. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన కీలక భేటీ సహా మూడు సమావేశాలకు డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం కేంద్రం రాష్ట్రపతి భవన్‌లో ఇచ్చిన విందులో థరూర్ పాల్గొని కాంగ్రెస్ సీనియర్లతోనే విమర్శలు ఎదుర్కొన్నారు.

# ఘోరం.. ఆడపిల్లని కోపంతో ఆరేళ్ల చిన్నారిని

మహారాష్ట్రలో దారుణం జరిగింది. ఆడపిల్ల అనే కోపంతో ఆరు సంవత్సరాల పసికందును సుప్రియ అనే ఓ కిరాతక తల్లి పొట్టన బెట్టకుంది. అనంతరం గుండెపోటుతో పాప మృతి చెందిందని కట్టుకథ అల్లింది. అయితే అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేపట్టగా అసలు నిజం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్ర నావీ ముంబై కళంబోలిలో మూడురోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం చిన్నారి తండ్రి ఎప్పటిలాగా విధులు ముగించుకొని ఇంటికి వచ్చారు. అయితే రావడంతోనే పాప అపస్మారక స్థితిలో పడి ఉండడం చూశారు. దీంతో వెంటనే తనను ఆసుపత్రికి తరలించంగా అప్పటికే తను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే దీనిని గుండెపోటుగా చిత్రీకరించడానికి సుప్రియ ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు శవపరీక్ష చేయించారు. దీంతో అసలు విషయం బట్టబయలైంది. అనంతరం పోలీసులు జరిపిన విచారణలో తనకు బాబు కావాలని ఉండేదని దానికి తోడు చిన్నారి మరాఠీ మట్లాడకపోవడంతో ఇంకా పగ పెంచుకుందని పోలీసులు తెలిపారు. గతంలోనూ సుప్రియ తన కూతురుకు పలుమార్లు హానీ కలిగించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆమెను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.







## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# భారత్-కెనడా మధ్య చిగురిస్తున్న వాణిజ్య బంధం

భారత్‌కెనడా దేశాల మధ్య గత కొంతకాలంగా నెలకొన్న దౌత్యపరమైన స్తబ్ధత వీడనుంది. ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మెరుగవ్వనున్నాయి. ఈ దేశాల మధ్య అత్యంత కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లేదా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (కాంప్రిహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్CEPA) పునరుద్ధరణకు రంగం సిద్ధమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అధికారికంగా చర్చలు ప్రారంభం కానున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.



**కీలక పర్యటనలు - సన్నాహక చర్చలు**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఫిబ్రవరిలో కెనడాలో పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో భాగంగా చర్చలకు పచ్చజెండా ఊపనున్నారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య అనధికారికంగా సన్నాహక చర్చలు జరుగుతున్నాయి. ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాలతో భారత్ కుదుర్చుకున్న ఒప్పందాల తరహాలోనే కెనడా కూడా పరస్పర రాయితీలతో కూడిన ఒక బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకోవాలని రంగం సిద్ధం చేస్తోంది.

**మార్క్ కార్నీ రాకతో మారిన సమీకరణాలు**

2023 సెప్టెంబర్‌లో హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణం విషయంలో జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించిన సంగతి తెలిసిందే. అయితే, 2025 మార్చిలో మార్క్ కార్నీ కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. ఇటీవల జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని మార్క్ కార్నీ మధ్య జరిగిన భేటీ ఈ ఒప్పందానికి పునాది వేసింది.

**50 బిలియన్ డాలర్ల వాణిజ్యం లక్ష్యం**

అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విదేశీ ఉత్పత్తులపై (భారతీయ వస్తువులపై 50% వరకు) భారీ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో భారత్‌కెనడా ఒప్పందం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. 2030 నాటికి ఈ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. కెనడా ప్రభుత్వం ఇప్పటికే డిసెంబర్ 13, 2025 నుంచి జనవరి 27, 2026 వరకు ఈ ఒప్పందంపై ప్రజాభిప్రాయాలను సేకరిస్తోంది. రాజకీయ ఉద్రిక్తతలను పక్కన పెట్టి ఆర్థిక ప్రయోజనాలే పరమావధిగా భారత్, కెనడాలు ముందుకు సాగుతున్నాయి. ఫిబ్రవరిలో పీయూష్ గోయల్ పర్యటనతో ఈ ఒప్పందం పట్టాలెక్కితే అది రెండు దేశాల వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల్లోని ఎగుమతిదారులకు ఊరటనిస్తుంది.

# పాకిస్థాన్‌ను వీడుతున్న మేధోసంపత్తి

పాకిస్థాన్‌లో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఏమాత్రం బాగాలేవు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ని జైలులో ఉంచడం, పాక్ ఆర్మీ చీఫ్‌గా ఆసిమ్ మునీర్ బాధ్యతలు చేపట్టడం, ఉగ్రవాద ప్రభావితం అధికంగా ఉండడం తదితర కారణాలతో అంతర్గతంగా పాక్‌లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రభావం ఆదేశ మేథో సంపత్తిపై పడుతున్నట్లు తెలుస్తోంది. గడిచిన రెండేళ్లలో పాక్ నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్లు పెద్దఎత్తున వలస వెళ్లినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఏ దేశ భవిష్యత్తయిన అక్కడి మేథో సంపత్తిపై ఆదారపడి ఉంటుంది. దేశంలోనే ప్రతిభావంతులు ఉపాధి, శాంతి భద్రతలు, తదితర కారణాలతో దేశాన్ని వీడినట్లయితే ఆదేశ అభివృద్ధికే ప్రమాదం. ప్రస్తుతం పాకిస్థాన్ ఆ పరిస్థితుల్లేనే ఉన్నట్లు తెలుస్తోంది. మిలిటరీచీఫ్‌గా ఆసిమ్ మునీర్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి పాక్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొందని నివేదికలు పేర్కొంటున్నాయి. గడిచిన 24 నెలలో పాకిస్థాన్‌లోని అంతర్గత పరిస్థితుల కారణంగా దాదాపు 5 వేల మంది డాక్టర్లు, 11 వేల మంది ఇంజినీర్లు, 13 వేల మంది అకౌంటెంట్లు దేశాన్ని వీడారని పలు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ మేథో సంపన్న వర్గం దేశాన్ని వీడడానికి అక్కడి ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్ నిరంకుశ విధానాలే కారణమని అక్కడి మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ పరిస్థితిపై పాక్ ఆర్మీచీఫ్ వ్యంగ్యంగా స్పందించారు. వారి వలస దేశానికి "బ్రెయిన్ గేన్" మాట్లాడారు. పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితిపై ఆదేశ సెనెటర్ ముస్తఫా నవాజ్ కోకర్ స్పందించారు. పాకిస్థాన్ ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ ఎకానమీగా ఉందని తెలిపారు. ఇంటర్నెట్ షట్‌డౌన్స్ వల్ల 1.62 బిలియన్ డాలర్లు నష్టం జరిగిందన్నారు. అంతేకాకుండా 2.37 మిలియన్ల ఫ్రీలాన్సింగ్ జాబులు రిస్కులో పడ్డాయన్నారు. ఈ ఆర్థిక వ్యవస్థను బాగు చేయాలంటే ముందుగా రాజకీయాల్ని సరిదిద్దాలి అని తెలిపారు. 2024 పాకిస్థాన్ నివేదికల ప్రకారం విదేశాలలో ఉద్యోగాల కోసం 7,27,381 మంది రిజిష్టర్ చేసుకున్నారు. ఈ ఏడాది నవంబర్ వరకూ దాదాపు 6,87,246 మంది ఉపాధి కోసం అప్లై చేసుకున్నారు. అంతేకాకుండా 20112024 మధ్య ఆదేశం వీడి వెళ్లిన ఆరోగ్య సిబ్బంది శాతం గతంతో పోలిస్తే 2,144 శాతం పెరిగిందని డేటా తెలుపుతుంది Aఇదిలా ఉండగా పాకిస్థాన్ నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కొంతమంది అక్కడి బిచ్చగాళ్ల మాఫియా మారారు. దీంతో దేశ పర్యాటక రంగం దెబ్బతింటుందని వారిని వెనక్కి పంపించి వేస్తున్నారు. దీంతో పాకిస్థాన్ పరువు అంతర్జాతీయంగా మంటగలిసింది.



# ఢిల్లీలో హై అలర్ట్.. 285 మంది అరెస్ట్

**న్యూఢిల్లీ:** కొత్త ఏడాది సమీపిస్తున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా స్థానిక పోలీసులు చర్యలు ప్రారంభించారు. సౌత్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ పరిధిలో నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్‌లో ఏకంగా 285 మంది నేరగాళ్లను పోలీసులు కటకటాల వెనక్కి తరలించారు. ఈ ఆకస్మిక దాడుల్లో భారీ ఎత్తున మారణాయుధాలు, మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో అసాంఘిక శక్తులు చెలరేగిపోయే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో పోలీసులు ఈ మెగా డ్రైవ్ నిర్వహించారు. 'ఆపరేషన్ ఆఘాత్' పేరుతో చేపట్టిన ఈ దాడుల్లో పోలీసులు పక్కా వ్యూహంతో నేరస్తుల అడ్డాగా పేరున్న పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో 40కి పైగా అక్రమ ఆయుధాలు, లక్షలాది రూపాయల నగదు లభ్యమైంది. వీటితో పాటు భారీ పరిమాణంలో డ్రగ్స్, అక్రమ మద్యం నిల్వలను కూడా



పోలీసులు ధ్వంసం చేశారు. సుమారు 1,000 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, నేర చరిత్ర ఉన్న 285 మందిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవస్థీకృత నేరగాళ్ల నెట్‌వర్క్‌ను నిర్మూలించడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగిందని పోలీస్ వర్గాలు తెలిపాయి. న్యూ ఇయర్ వేడుకల సమయంలో గొడవలకు దిగే అవకాశం ఉన్న రౌడీ షీటర్లు, డ్రగ్స్ స్మగ్లర్ల పని పట్టేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేశామని సీనియర్ పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

# షార్ట్‌లతో తిరగొద్దు..

**బాఘ్‌పత్:** ఆధునిక పోకడలతో యువత తప్పుదారి పడుతోందని భావించిన ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పత్ జిల్లా 'థాంబా దేశ్ పంచాయతీ' సంచలన నిర్ణయం తీసుకుంది. సమాజంలో సంప్రదాయ విలువలను కాపాడటంతో పాటు, పాశ్చాత్య సంస్కృతి ప్రభావాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా టీనేజర్లపై పలు ఆంక్షలు విధిస్తూ తీర్మానం చేసింది. 18 నుంచి 20 ఏళ్ల లోపు వయసున్న యువతీ యువకులు స్మార్ట్‌ఫోన్లు వాడకూడదని, బహిరంగ ప్రదేశాల్లో హాఫ్ ప్యాంట్లు (షార్ట్స్) ధరించడంపై నిషేధం విధిస్తున్నట్లు పంచాయతీ పెద్దలు ప్రకటించారు. ఈ నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయని, వీటిని ఉల్లంఘించిన వారిపై సామాజిక చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



**గౌరవ మర్యాదలకు భంగం**

ఈ నిర్ణయానికి గల కారణాన్ని పంచాయతీ పెద్దలు వివరిస్తూ.. స్మార్ట్‌ఫోన్ల కారణంగా పిల్లలు కుటుంబానికి దూరమవుతున్నారని, ఇది వారి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లను కేవలం ఇళ్లకే పరిమితం చేయాలని, అవసరమైతే తప్ప బయటకు తీసుకురావద్దని వారు సూచించారు. పాశ్చాత్య దుస్తులైన హాఫ్ ప్యాంట్లు ధరించడం వల్ల గ్రామీణ ప్రాంత గౌరవ మర్యాదలకు భంగం కలుగుతుందని, అందుకే యువతీయువకులు సంప్రదాయ దుస్తులనే ధరించాలని తీర్మానించారు. యువత తమ ఖాళీ సమయాన్ని సోషల్ మీడియాలో కాకుండా కుటుంబ పెద్దలతో గడుపుతూ విలువలు నేర్చుకోవాలని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.

**వాట్సాప్ ఆహ్వానాలు చాలు..**

వివాహ వేడుకల విషయంలోనూ పంచాయతీ పెద్దలు పలు మార్గదర్శకాలను తెలిపారు. ఆడంబరాలకు పోయి భారీ ఖర్చులతో పెళ్లిళ్లు చేయవద్దని, ఇళ్ల వద్ద నిరాడంబరంగా వివాహాలు జరపాలని కోరారు. అతిథుల సంఖ్యను పరిమితం చేయడంతో పాటు, ఖరీదైన వివాహ పత్రికలకు బదులుగా వాట్సాప్ ద్వారానే ఆహ్వానాలు పంపుకోవాలని సూచించారు. ఈ నిబంధనలపై పంచాయతీ పెద్దలు చౌధరి ఓంపల్ సింగ్, బ్రజ్‌పాల్ సింగ్ మాట్లాడుతూ.. సామాజిక ఐక్యతను కాపాడేందుకే ఏకాభిప్రాయంతో ఈ నిర్ణయాలు తీసుకున్నామని, ఇవి ఎవరి వ్యక్తిగత స్వేచ్ఛను హరించేవి కావని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బాఘ్‌పత్ ప్రాంతంలోని పలు గ్రామాల ప్రజలు ఈ నిర్ణయానికి మద్దతు పలుకుతుండగా, యువత మాత్రం ఈ ఆంక్షలపై అసహనం వ్యక్తం చేస్తున్నది.

# మోదీని ప్రశంసిస్తూ దిగ్విజయ్ సింగ్ కామెంట్స్

కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలను ప్రశంసిస్తూ సోషల్ మీడియా పోస్ట్ పెట్టారు. ఒకప్పుడు సాధారణ కార్యకర్తలా పనిచేసిన వ్యక్తి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎదిగారన్నారు. ప్రధాని మోదీ 1990 దశకంలో ఉన్న చిత్రాన్ని తన ఎక్స్ ఖాతాలో జోడిస్తూ ఈ కామెంట్ చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్‌ను ఇరుకున పడేశాయి. ప్రస్తుతం కాంగ్రెస్ వ్యవహారం చూస్తుంటే పెనం లోంచి పొయ్యి మీద పడ్డ చందాన కనిపిస్తుంది. ఇప్పటికే తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యలు తరచుగా ఆ పార్టీని ఇబ్బందులకు గురిచేస్తూ సంస్థాగత లోపాలను ప్రశ్నిస్తుంటే.. తాజాగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ కీలక నేత దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యలు హస్తానికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టాయి. దిగ్విజయ్ సింగ్, ప్రధాని మోదీకి సంబంధించిన 1990 దశకం చిత్రాన్ని తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఆ చిత్రంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సింగ్ వాఘేలా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంలో తీసింది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ ఉన్నారు. ఇందులో ప్రధాని మోదీ సాధారణ కార్యకర్తలా అద్వానీ ముందు నేలపై కూర్చొని ఉన్నారు. ఆ చిత్రాన్ని ప్రశంసిస్తూ దిగ్విజయ్ సింగ్ పోస్ట్ చేశారు. ఈ చిత్రాన్ని నేను కోరాలో చూశాను. ఇది చాలా ఇంపాక్ట్ ఫుల్ అనిపించింది. ఆర్ఎస్ఎస్, బీజేపీ, జనసంఘ్ సంస్థాగత నిర్మాణం ఎలా ఉంటుందో ఈ చిత్రం తెలుపుతుంది. ఒకప్పుడు



నాయకుల ముందు నేలపై కూర్చున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు దేశానికే ప్రధాని అయ్యారు. ఇది సంస్థ యొక్క గొప్పతనానికి నిదర్శనం. జైశ్రీరామ్" అని దిగ్విజయ్ సింగ్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా ఆ పోస్టును ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు ట్యాగ్ చేశారు. ఈ పోస్టుతో బీజేపీ కాంగ్రెస్‌పై అటాక్ స్టార్ట్ చేసింది. దిగ్విజయ్ సింగ్ పోస్టులకు రాహుల్ సమాధానం ఇవ్వగలరా అని ప్రశ్నించింది. అయితే దీనిపై స్పందించిన దిగ్విజయ్ సింగ్ తాను ఆర్ఎస్ఎస్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. తాను కేవలం ఆర్గనైజేషన్ సంస్థగత నిర్మాణాన్ని మాత్రమే తాను ప్రశంసించానని తెలిపారు. కాగా వారం రోజుల క్రితం దిగ్విజయ్ సింగ్ కాంగ్రెస్ పార్టీలోని లోపాలను బహిరంగంగా ప్రశ్నించారు "రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్‌కు ఎలా సంస్కరణలు అవసరమో కాంగ్రెస్‌కు సైతం అదేవిధంగా సంస్కరణలు అవసరం. నాయకత్వ వికేంద్రీకరణ జరగాలి. మీరు అది చేయగలరని నాకు తెలుసు. కానీ మిమ్మల్ని ఒప్పించడమే పెద్ద ప్రాబ్లం అని రాహుల్‌ని ఉద్దేశించి అన్నారు. ఈ వ్యాఖ్యలపై గతంలో దుమారం చెలరేగింది.









# రాత్రికి రాత్రే ఫేమస్ అయిన సోషల్ మీడియా స్టార్స్!

**ఈ ఏడాది బాగా క్లిక్కయిన సాంగ్స్‌లో వైరల్ వయ్యారి ఒకటి. యంగ్ హీరోయిన్ శ్రీలీల స్టెప్పులు.. పాట రిథమ్.. అన్నీ సరిగ్గా సెట్టయ్యాయి. అందుకే ఆ పాట అంత వైరల్ అయింది. ఈ సాంగ్‌లో.. ఇన్‌స్టాగ్రామ్‌లో నా ఫాలోయింగు చూశావంటే మైండ్ బ్లోయింగు.. ఫాలోవర్స్ అందరికీ నేనే డార్లింగు నేనేమీ చేసినా పుల్లు ట్రెండింగు అన్న లిరిక్స్ ఉంటాయి. అన్నట్లుగానే కొందరు పూసలమ్ముకుని ఫేమస్ అయితే మరికొందరు సెలబ్రిటీలతో లవ్‌లో పడి వైరల్ అయ్యారు. అలా ఈ ఏడాది సోషల్ మీడియాలో వైరల్ అయిన మహిళలెవరో చూసేద్దాం..**

**మోనాలిసా**

మోనాలిసా.. మొన్నటివరకు పూసలమ్ముకునే అమ్మాయి. కానీ ఇప్పుడు సినిమా హీరోయిన్. మధ్యప్రదేశ్‌కు చెందిన మోనాలిసా.. ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో పూసల దండలు అమ్ముకునేందుకు వెళ్లింది. కానీ తన తేనెకళ్లతో అందరి దృష్టిలో పడింది. ముఖ్యంగా సోషల్ మీడియాలోకి ఎక్కింది. ఇంకేముంది రాత్రికిరాత్రే స్టార్ అయిపోయింది. ఒక సాంగ్‌లో నటించడంతో పాటు హిందీ, తెలుగు భాషల్లో హీరోయిన్‌గా సినిమాలు చేస్తోంది.

**ఆర్యప్రియ భుయన్**

కేవలం ఒకే ఒక్క ఎక్స్‌ప్రెషన్‌తో వైరల్ అయిపోయింది ఆర్యప్రియ భుయన్. ఈ ఏడాది ఏప్రిల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్ మధ్య జరిగిన ఓ మ్యాచ్‌కు అందరిలాగే ఆర్యప్రియ కూడా హాజరైంది. మహేంద్ర సింగ్ ధోనీ అవుట్ అయినప్పుడు ఆమె కోపంతో ఓ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది. కెమెరామన్ దాన్ని క్యాప్చర్ చేయడం.. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవడం ఇట్టే జరిగిపోయింది. అలా ఒక్క వీడియోతో ఓవర్‌నైట్ స్టార్ అయింది.

**గౌరీ స్ప్రాట్**

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్‌కు ఇదివరకే రెండు పెళ్లిళ్లవగా.. ఇద్దరు భార్యలకు విడాకులిచ్చేశాడు. మూడో పెళ్లి ఆలోచన లేదంటూనే ఓ మహిళతో ప్రేమలో పడ్డాడు. ఆవిడే గౌరీ స్ప్రాట్. ముంబైలో ఓ సెలూన్ నడుపుతూ ప్రైవేట్ లైఫ్ గడుపుతున్న గౌరీ.. ఆమిర్‌తో ప్రేమ వ్యవహారం వల్ల సెన్సేషన్‌గా మారింది.

**అలీషా ఓరీ**

ఈమె కూడా ఐపీఎల్ మ్యాచ్ ద్వారా క్లిక్ అయిన బ్యూటీనే! అలీషా కేకేఆర్ (కోల్‌కతా నైట్ రైడర్స్) అభిమాని. వెస్ట్ ఇండీస్ క్రికెట్ దిగ్గజం డ్వేన్ బ్రావోతో కలిసి అలీషా స్టెప్పులేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టింది. దీంతో ఎవరీ మిస్టరీ గర్ల్ అని నెటిజన్లు తెగ వెతికేసి తనను వైరల్ చేశారు. అలీషా మోడల్, మేకప్ ఆర్టిస్ట్. తను 2021లో మిసెస్ ఇండియా లీగసీ టైటిల్ గెల్చుకుంది. 2023లో జరిగిన మిసెస్ యూనివర్స్ 2022 పోటీల్లో మిసెస్ పాపులర్ 2022 టైటిల్ అందుకుంది.

**మహికా శర్మ**

క్రికెటర్ హార్దిక్ పాండ్యా 2024లో భార్య నటాషాతో విడాకులు తీసుకున్నాడు. ఆ తర్వాత మహికా శర్మ అనే మోడల్‌తో ప్రేమలో పడ్డాడు. వీరిద్దరూ చెట్టాపట్టా లేసుకుని తిరుగుతున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బోలెడున్నాయి. అలా క్రికెటర్‌తో ప్రేమ కారణంగా మహికా ఒక్కసారిగా వైరల్ అయింది.



# మాస్ సాంగ్ కమింగ్

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్ర హీరోలైన చిరంజీవి, వెంకటేశ్ కలిసి ఓ మాస్ సాంగ్‌లో చిందేశారు. మరి... వారి డ్యాన్స్‌లు ఏ రేంజ్‌లో ఉన్నాయో తెలియాలంటే ఈ నెల 30 వరకూ వేచి చూడాల్సిందే. చిరంజీవి హీరోగా నటించిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ట్యాగ్‌లైన్. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్ హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో హీరో వెంకటేశ్ ముఖ్యపాత్ర పోషించారు. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' 2026 జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే 'మీసాల పిల్ల...', 'శశిరేఖ..'పాటలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం చిరంజీవి, వెంకటేశ్ ఓ మాస్ నంబర్‌కి డ్యాన్స్ చేశారు. ఈపాట ప్రోమోని నేడు రిలీజ్ చేసి, పూర్తిపాటని ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు ప్రకటించి, 'మెగా విక్టరీ మాస్ సాంగ్' కమింగ్ అంటూ చిరంజీవి, వెంకటేశ్ డ్యాన్స్ చేస్తున్న పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రానికి కెమెరా: సమీర్ రెడ్డి.

## రజనీ కోసం మొన్న ఆమిర్..
# ఇప్పుడు షారూఖ్!

రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలకు ఇతర ప్రముఖ నటుల సపోర్టింగ్ తప్పనిసరిగా మారిందా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ఈయన ఇంతకు ముందు నటించిన జైలర్, వేట్టయయాన్, కూలీ చిత్రాల్లో ఇతర భాషలకు చెందిన ప్రముఖ నటులు ముఖ్య భూమిక పోషించిన విషయం తెలిసిందే! వీటిలో జైలర్ చిత్రం మినహా ఇతర చిత్రాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయాయి.

**రజనీకాంత్ సినిమాలో గెస్టులు**

జైలర్ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు బాలీవుడ్ నటుడు జాకీష్రాఫ్, కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్ లాల్ కీలక పాత్రలు పోషించారు. అదేవిధంగా హీరోయిన్ తమన్నా ప్రత్యేక పాట సినిమాకు మరింత బలంగా మారింది. ఇక వేట్టయాన్ చిత్రంలో బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ముఖ్యపాత్ర పోషించారు. అయినప్పటికీ ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది.

**మిక్స్‌డ్ టాక్**

అదేవిధంగా రజనీకాంత్ ఇటీవల నటించిన కూలీ చిత్రంలోనూ బాలీవుడ్ స్టార్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో నటించారు. టాలీవుడ్ స్టార్ నాగార్జున, శాండిల్‌వుడ్ స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రలను పోషించారు. ఈ సినిమా రూ.500 కోట్లు రాబట్టినప్పటికీ మిక్స్‌డ్ టాక్ సంపాదించుకుంది. ప్రస్తుతం రజనీకాంత్ నటిస్తున్న చిత్రం జైలర్-2. ఇది జైలర్ చిత్రానికి సీక్వెల్.

**జైలర్ 2లో సూపర్ స్టార్**

ఇందులోనూ మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, శాండిల్ వుడ్ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి, బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు నటి రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఇందులో అతిథి పాత్రలో బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్ ఖాన్ నటిస్తున్నట్లు సమాచారం. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి.. జైలర్ 2లో షారూఖ్ ఉన్నట్లు పేర్కొన్నాడు. అనిరుధ్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్‌లో తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది.







# చాలా ఏళ్ల తర్వాత సతీమణితో వేదికపై రానున్న విజయ్!

నటుడు విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం జననాయకన్. నటి పూజా హెగ్డే నాయకిగా నటించిన ఇందులో మమితా బైజు ముఖ్యభూమికలు పోషించారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతి నాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ పిక్చర్స్ భారీ బడ్జెట్లో నిర్మించింది. హెచ్.వినోద్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతలను నిర్వహించిన ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని 2026 జనవరి 9వ తేదీన తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. ఇది నటుడు విజయ్ నటిస్తున్న చివరి చిత్రం ప్రస్తుతం ఆయన తమిళగ వెట్రికళగం పేరుతో రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దీంతో జననాయకన్ చిత్రాన్ని తన రాజకీయ జీవితానికి తోడ్పడేలా రూపొందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది సమకాలీన రాజకీయాలను ఆవిష్కరించే కథాచిత్రంగా ఉంటుందని సమాచారం. దీంతో జననాయకన్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలోని మూడు పాటలు ఇప్పటికే విడుదలై విజయ్ అభిమానుల్లో జోష్‌ను నింపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చిత్ర ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 27న చెన్నైలో కాకుండా మలేషియాలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు.

**విజయ్ సతీమణి పాల్గొంటారా?**

జననాయకన్ చిత్రం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి చెన్నై నుంచి పలువురు సినీ ప్రముఖులు మలేషియాకు వరుస కట్టారు. ముఖ్యంగా దర్శకుడు అట్లీ, నెల్సన్ తదితరులు మలేషియాకు మలేషియాకు వెళ్లారు. నటుడు విజయ్ కూడా తన తల్లి శోభ చంద్రశేఖర్, బంధువు, గాయని పల్లవి వినోద్ తదితరులు ప్రత్యేక విమానంలో చెన్నై నుంచి మలేషియాకు చేరుకున్నారు. అదేవిధంగా విజయ్ భార్య సంగీత, కొడుకు జెసన్ సంజయ్ కూడా మలేషియాకు వెళ్లారు. అయితే వీరు జననాయకన్ చిత్ర ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారా లేదా అన్నదే ఇప్పుడు ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే నటుడు విజయ్ ఆయన భార్య సంగీత మధ్య సఖ్యత లేదంటూ చాలాకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అలాంటిది సంగీత ఆమె కొడుకు, కూతురు దివ్య సాషా జననాయక్ చిత్ర ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటే ఇప్పటివరకు జరిగిన ప్రచారానికి తెరదించినట్లు అవుతుంది.



# ఓటీటీలో వివాదస్పద సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..

బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ యామీ గౌతమ్ జంటగా నటించిన చిత్రం 'హక్'. ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది. దర్శకుడు సుపర్ణ్ వర్మ తెరకెక్కించిన ఈ మూవీ నవంబర్ 7న విడుదలైంది. ఈ చిత్రం మహిళల హక్కులకు మద్దతు ఇచ్చిన షా బానో వర్సెస్ అహ్మద్ ఖాన్ కేసు ఆధారంగా కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కించారు. అయితే, 'హక్' సినిమాలో ఇస్లాం విడాకుల పద్ధతిని ప్రశ్నిస్తూ సాగే ఒక సీన్‌పై వివాదం మొదలైంది. దీంతో బ్యాన్ చేయాలని ఆ సమయంలో డిమాండ్ కూడా చేశారు. హక్ సినిమా జనవరి 2, 2026 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ కోర్ట్ డ్రామా మూవీ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు పొందింది. విమర్శకుల నుంచి కూడా అభినందనలు వచ్చాయి. షా బానో నిజజీవిత కథ మళ్లీ ఒకసారి దేశవ్యాప్తంగా చర్చల్లోకొచ్చింది. హక్ సినిమాకు షా బానో ట్రిబుల్ తలాక్ కేసే ప్రేరణగా తీశారు. మహిళల హక్కులు, లౌకికవాదం, మతం వంటి అంశాలపై ఈ మూవీ ఉంటుంది. పెళ్లైన 40 ఏళ్ల తర్వాత ట్రిబుల్ తలాక్ ద్వారా విడాకులు ఇస్తే పరిస్థితి ఏంటి..? న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం ఏంటి అనేది హక్ మూవీలో చూడొచ్చు.

# మూడేళ్ల తర్వాత ఫ్యాన్స్ కోసం ప్రభాస్.. రాజా సాబ్ ప్రీ రిలీజ్ వేడుక ఎక్కడంటే..

ప్రభాస్‌దర్శకుడు మారుతి కాంబినేషన్ సినిమా 'ది రాజా సాబ్'.. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. అమెరికాలో టికెట్ బుకింగ్స్ కూడా ఇప్పటికే ఓపెన్ అయ్యాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నేడు (డిసెంబర్ 27)న సాయంత్రం 5 గంటలకు ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. కూకట్‌పల్లిలోని కైత్లాపూర్ గ్రౌండ్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీగా ఫ్యాన్స్ రానున్నారు. ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా ఇదే గ్రౌండ్‌లో 220 ఫీట్ల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి రికార్డ్ క్రియేట్ చేశారు. మీడియాకు పూర్తిగా దూరంగా ఉండే ప్రభాస్.. ఫ్యాన్స్ కోసం చాలా కాలం తర్వాత వేదికపైకి రానున్నారు. 'సలార్' సినిమాకు ఎలాంటి ఈవెంట్ లేకుండానే రిలీజ్ అయింది. ఆ తర్వాత 'కల్కి' సినిమాకు మాత్రం బుజ్జిని పరిచయం చేస్తూ సందడిగా డార్లింగ్ కనిపించారు. కానీ, మరే ఈవెంట్‌లో ప్రభాస్ కనిపించలేదు. బహిరంగ వేదికలపై కనిపించడం తనకు పెద్దగా ఇష్టం ఉండదు. తమ హీరోను చూసి చాలా ఏళ్లు అవుతుందని అభిమానులు కోరుతూ ఉండటంతో రాజా సాబ్ ఈవెంట్‌లో ఆయన పాల్గొనున్నారు. ఇదే విషయాన్ని నిర్మాత ఎస్‌కేఎన్ కూడా తెలిపారు. ఈ లెక్కన సుమారు 3ఏళ్ల తర్వాత ప్రభాస్ పబ్లిక్ వేదికపైకి రానున్నారు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com